నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | జులై 21, 2024 | www.navatelangana.com

మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి

నవతెలంగాణ-చండూరు



ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం మనందరి పైన ఉందని చండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ ఆఫీస్ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక చెట్టు నుండి 120 కేజీల ఆక్సిజన్ లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ , ఆర్డీఓ సుబ్రహ్మణ్యం తహసీల్దార్ దశరథ, మున్సిపల్ కమిషనర్, మణికరణ్ , మేనేజర్, అరుణ కుమారి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, అరవింద్‌రెడ్డి, పాల్గొన్నారు

గంజాయి ,మత్తు పదార్థాలతో అనర్థాలపై అవగాహన

నవతెలంగాణ- చండూరు



మండలం లోని పుల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పై కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. స్టూడెంట్ కేరీర్ అడ్వైజర్ వివేక్ ముత్తోజు మాట్లాడుతూ విద్యార్థులకు చెడు అలవాట్ల పట్ల,మాదక ద్రావ్యాల వాడటం వల్ల వచ్చే నష్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల వారికి తగు సూచనలు, సలహాలతో మోటివేషన్ స్పీచ్ ద్వారా విద్యార్థులకు,తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మురళి మనోహర్ రెడ్డి ,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు సరస్వతీ , శ్రీనివాస్ రెడ్డి ,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అనధికార గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం

- వ్యవసాయ శాఖ పరిపాలనాధికారి అబ్దుల్ మన్నాన్ సస్పెన్షన్
- తప్పు చేస్తే ఏ అధికారిని వదిలిపెట్టబోమని హెచ్చరిక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు సైతం పెట్టకుండా మూడు రోజుల నుండి విధులకు గైర్హాజరవుతున్న జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం పరిపాలన అధికారి అబ్దుల్ మన్నన్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.శనివారం ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, రైతు రుణమాఫీకి సంబంధించి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగాన్ని తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ పరిశీలన సందర్భంగా కార్యాలయ పరిపాలనాధికారి అబ్దుల్ మన్నన్ గడచిన మూడు రోజులుగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్ వివరాలను అడగగా, ఎలాంటి సెలవు దరఖాస్తు చేసుకోలేదని, అలాగే సమాచారం సైతం ఇవ్వలేదని కార్యాలయ సిబ్బంది తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే అబ్దుల్ మన్నన్ ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పనివేళల్లో కార్యాలయంలో ఉండకపోయినా, ఎలాంటి సమాచారం లేకుండా, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ శాఖ ఉద్యోగులనైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అందువల్ల జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావద్దని ఆదేశించారు.

ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేయకపోవడం పట్ల మండిపాటు

రైతు రుణమాఫీకి సంబంధించి ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయకపోవడం పట్ల కలెక్టర్ నారాయణరెడ్డి సిబ్బందిపై మండిపడ్డారు. తక్షణమే ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను రెండు ఫోన్ నెంబర్లు తక్షణమే ఏర్పాటు చేయాలని, వాటిని నమోదు చేసేందుకు, మాట్లాడేందుకు ఇద్దరు చొప్పున నలుగురు ఉద్యోగులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులకు వెంటనే వివరాలు తెలియజేసేందుకు కంప్యూటర్, లేదా ల్యాప్టాప్‌లో లాగిన్ అయి వారి సమస్యను పరిష్కరించేందుకు లేదా రుణమాఫీ డబ్బులు ఎందుకు జమకాలేదో తెలిపేందుకు వెంటనే రెండు కంప్యూటర్లు, ఇద్దరు ఆపరేటర్లను ఏర్పాటు చేయాలని, వారికి సహాయకులుగా ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్ లను ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ను ఫోన్లో ఆదేశించారు. అలాగే రుణమాఫీకి సంబంధించి కార్యాలయంలో పెద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా బ్యాంకులలో సంప్రదించాలని, అక్కడికక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సందీప్ కుమార్‌తో మాట్లాడిన కలెక్టరు

తనకు రుణమాఫీ డబ్బులు 96,500 జమ కాలేదని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కార్యాలయానికి వచ్చిన చింతమల్ల సందీప్ కుమార్‌తో కలెక్టర్ మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆ రైతుకు సంబంధించిన బ్యాంకు మేనేజర్ లేదా వ్యవసాయ అధికా రితో మాట్లాడి లాగిన్ లో పరిశీలించి సమస్యను పరిష్కరిం చాలని పక్కనే ఉన్న వ్యవసాయ శాఖ ఏడి హుస్సేన్ బాబును ఆదేశించారు. రుణమాఫీకి సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే గతంలోనే జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 7288800023 కు ఫోన్ చేయాలని తెలిపారు.మధ్యవర్తులను నమ్మవద్దని, ముఖ్యంగా రుణమాఫీకి సంబం ధించి డబ్బులు జమ చేసే విష యంలో సైబర్ నేరగాళ్లు ఫోన్ల ద్వారా అడిగే వివరాలకు స్పందించవద్దని, ప్రత్యేకంగా ఓటిపి, ఆధార్ నంబర్ వంటివి చెప్ప వద్దని అయిన పునరుద్ఘాటించారు.

ఎడతెరిపి లేని వాన

- నల్లగొండ జిల్లావ్యాప్తంగా 14.8 సగటు వర్షపాతం నమోదు
- అత్యధికంగా వేములపల్లిలో అత్యల్పంగా నేరడుకొమ్ములో వర్షం నమోదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అల్పపీడన ద్రోని ప్రభావంతో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం వరకు 14.8 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. జిల్లాలోని వేములపల్లి మండలంలో అత్యధికంగా 31.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా నేరేడు కొమ్ములో 1.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. వేములపల్లి, దామరచర్ల, అనంతరం వర్షపాతం ఎక్కువగా నల్లగొండ మండలంలోని 29.9 మిల్లీమీటర్లు వర్షం నమోదయింది. జిల్లా వ్యప్తంగా నేటికీ 163.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 225.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. 38 శాతం వర్షపాతం అధికంగా నల్లగొండ జిల్లాలో నమోదయింది. అల్పపీడన ధోని ప్రభావంతో మరో రెండు రోజులపాటు వర్షాలు ఎ ˇ డ ˉ అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

మండలాల వారిగా వర్షపాతం..

వేములపల్లి 31.5 మి.మీ, దామెరచెర్ల 30.2, నల్గొండ 29.9, కేతేపల్లి 27.8, మాడుగులపల్లి 27.8, తిప్పర్తి 26.5, కనగల్ 23.4, మునుగోడు 23.3, మిర్యాలగూడ 21.8, నక్రేకల్ 20.5, త్రిపురారం 20.2, నిడ్మనూరు 19.6, చందూర్ 18.1, నార్కట్‌పల్లి 16.7, కట్టంగూర్ 16.5, అనుముల 15.4, అడవిదేవులపల్లి 12.6, శాలిగౌరారం 11.5, చిట్యాల్ 10.4, గుండ్లపల్లి 8.8, మర్రిగూడ 7.6, గుర్రంపోడ్ 7.3, నాంపల్లి 7.0, తిరుమలగిరి సాగర్ 6.6, గట్టుపల్ 6.3, పిఎపల్లి 5.2, పెద్దవూర 4.9, చింతపల్లి 4.9, చందంపేట 3.5, దేవరకొండ 2.8, కొండమల్లేపల్లి 2.5, నేరేడుగొమ్ము 1.3. మిల్లీమీటర్లు.



రుణమాఫీ జబితాలో పేరులేని వారు వ్యవసాయాధికారిని సంప్రదించండి

- ఏఓ నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ -డిండి

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతు రుణమాఫీ మొదటి విడుత పేరుల జాబితాలో పేర్లు రానివారు నిరాశపడవద్దని మండల వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటలో రైతులను కోరారు. రుణమాఫీ మొదటి విడత జాబితాలో పేరు రానివారు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని వెళ్లితే ఏఈఓలు ఆన్‌లైన్‌లో పరిశీలించి సమస్య ఎక్కడ ఉన్నదో తెలియచేస్తారని తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా సంబంధిత వ్యవసాయ విస్తరణా అధికారులను కలిసి గ్రీవెన్స్‌లో ధరఖాస్తులు ఇవ్వాలని కోరారు.



మనిషికో మొక్క నాటాలి : ఆర్డీఓ

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఇంటికి ఒక కాదు మనిషికో మొక్క నాటి భవిష్యత్ తరాలకు మంచి ఆక్సిజన్ అందివ్వాలని మిర్యాలగూడ ఆర్డీఓ గూడూరు శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో మేద ఫౌండేషన్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లు నరకడం వల్ల వాతావరణంలో పెను మార్పులు సంబవించి భవిష్యత్ తరాల వారికి ప్రమాదాలు అందించే వారమవుతున్నామన్నారు.ప్రతి మనిషి బాధ్యతగా రానున్న తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యం అందించేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల, గ్రామాల్లోని ప్రధాన కూడలిలో మొక్కలు నాటారు. మాజీ సర్పంచులు మేద సురేందర్ రెడ్డి, తక్కెలపల్లి శ్రీను ,హెచ్ఎం మంగ్యా నాయక్ ,మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ రవి నాయక్, సిహెచ్ రవికుమార్, అంజి ,వేణు, నాగరాజు ,నాగేంద్రబాబు, బ్రహ్మాచారి, ఆనంద్, యువ నాయకులు కిరణ్, రవి, మహేష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు పాసులు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని తుంగపాడు ఆదర్శ పాఠశాలలో 50 మంది విద్యార్థులకు శనివారం బస్సు పాసులు పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడచైతన్య జనసేన దివ్యాంగ క్లబ్ ద్వారా మోడల్ స్కూల్లో పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అంధించే సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ దివ్యాంగ అధ్యక్షులు సింగ్ రాంబాబు, సెక్రటరీ గట్టు వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ,ప్రిన్సిపల్ సుజాత పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పై అపోహలు వద్దు

- రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదు
- నల్లగొండ జిల్లాలో రెన్యువేషన్ వర్తించదు
- జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



పంట రుణాలు తీసుకున్న రైతులు రుణమాఫీ పై అపోహ పడవలసిన అవసరం లేదని , రేషన్ కార్డు క్రైటీరియా కాదని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.నార్కట్ పల్లి పట్టణంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ పై ఉన్న అపోహలను తొలగించేందుకు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు సర్వం సిద్ధం చేసిందన్నారు.. 2018 డిసెంబర్ 12న నుంచి డిసెంబర్9 2023 వరకు వ్యవసాయ రుణాలు పొందిన రుణానికి మాఫీ లభిస్తుందని చెప్పారు. బ్యాంకులో బంగారంపై ఇతర ఆభరణాలపై, ఇతర రుణాలు ఉన్నప్పుడు మాత్రమే వ్యవసాయ పంట రుణం మాఫీ కాకుండా చూపిస్తుందని చెప్పారు. రైతుల వివరాలు సెంట్రల్ బ్యాంకు నుంచి తీసుకొని నేరుగా రుణమాఫీ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారని చెప్పారు.

రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదు

రైతు రుణమాఫీ కి రేషన్ కార్డు ప్రామాణికం కాదని కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్ కార్డు అని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ చెప్పారు. ఒక కుటుంబంలో రెండు లక్షల వరకు పంట రుణం తీసుకున్న వారికి ప్రస్తుతం మాఫీ లభిస్తుందని చెప్పారు. 20 18 డిసెంబర్ 12 కంటే ముందు, 2023 సంవత్సరం డిసెంబర్ 9 తర్వాత పొందిన రుణాలకు ఈ రుణమాఫీ పథకం వర్తించదన్నారు. రుణమాఫీ పొంది బ్యాంకులో డబ్బులు చెల్లించినప్పటికీ, రుణం ఖాతా మూసి వేయకుండా ఉంటే ఆ ఖాతాలో సైతం రుణమాఫీ జమ అవుతుందని చెప్పారు.

నల్లగొండ జిల్లాలో రెన్యువేషన్ వర్తించదు

నల్లగొండ జిల్లాలో పంట రుణాలు పొందిన రైతుల కు ప్రస్తుత రుణమాఫీ పథకంలో రెన్యువేషన్ వర్తించదని పేర్కొన్నారు . రైతులకు బ్యాంకులలో ఎలాంటి ఇబ్బందులు కలిగిన వ్యవసాయ అధికారులకు సంప్రదించాలని సూచించారు.

అందుబాటులో వ్యవసాయ అధికారులు

రైతులు తీసుకున్న పంట రుణాల రుణమాఫీ పథకాన్ని సంపూర్ణంగా రైతులకు న్యాయం చేసేందుకు ఆదివారం సైతం వ్యవసాయ అధికారులు రైతు వేదిక కార్యాలయంలో అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశామని, రైతుల రుణమాఫీ వివరాలు తెలుసుకునే విధంగా వారికి ప్రత్యేకంగా ఫోన్లో యాప్ కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతు బీమా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు మార్గదర్శకాలు జారీ అయ్యాయని, నూతనంగా భూమి కొనుగోలు చేసిన వారు గతంలో 58 సంవత్సరాల లోపు ఉన్న వారు బీమా చేయించుకుని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నకిరేకల్ ఏ డి ఏ రామారావు నాయక్, మండల వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, ఏఈఓ లు లియాకత్ అలి, విష్ణువర్ధన్ రెడ్డి, రైతులు సామ కొండల్ రెడ్డి, ఉప్పుల రామిరెడ్డి, మాధవరెడ్డి. పాల్గొన్నారు.



స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్కీం వర్కల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూజిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి కోరారు. శనివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో స్కీం వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీమ్ వర్కలు అయిన అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, వివోఏ, ఆర్ పి లు, జాతీయ ఆరోగ్య కార్యకర్తలు సమస్యలను పరిష్కరించాలన్నారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పనికి తగ్గ వేతనం అందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో స్కీం వర్కర్లు చేసిన సమ్మె కాలపు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు భవాండ్ల పాండు, అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజాద్, బ్రహ్మచారి, బాషా, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మండలం మంగలపల్లి గ్రామంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ ప్రేమలత, ఆయా పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ -కేతేపల్లి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టు మూసి రిజర్వాయర్‌కు వరద నీరు వచ్చి చేరడంతో క్రమంగా నీటిమట్టం పెరుగుతుండటంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శనివారము మూసి ప్రాజెక్టు డ్యాం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎక్కువ నుంచి ఒక్కసారిగా భారీగా వరదనీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం అన్ని క్రస్ట్ గేట్లు ఆపరేటింగ్ సిస్టం సారిగా ఉందా లేదా చూసుకోవాలని చెప్పారు. ప్రాజెక్టు రికార్డులను పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దిగువ మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డి ఈ ఈ చంద్రశేఖర్ సూర్యాపేట తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ఏఈ ఉదయ్ కుమార్ ఉన్నారు.

639.60 అడుగుల వద్దకు చేరిన మూసీ నీటి మట్టం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టు మూసీరిజర్వాయర్‌కు మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు నీటిమట్టం 639. 6 లకు చేరుకుంది. ఎగువ నుంచి 1550 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 639.60 అడుగులు ఆద్రస్థిరంగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 4.4 టీఎంసీలుగా ప్రస్తుతం 2.99 టీఎంసీల నీరు వచ్చి చేరింది . ప్రాజెక్టులో నీటిమట్టం పెరుగుతుండడంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యాం అధికారులు డి ఈ చంద్రశేఖర్ ఏఈ ఉదయ్ కుమార్ తెలిపారు.

సమీకృత పాఠశాలకు స్థల పరిశీలన

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమీకృత పాఠశాల స్థల పరిశీలనకు రెవెన్యూ అధికారులు సన్నద్ధం అవుతున్నట్ల సమాచారం. గురుకుల పాఠశాలలతో సమాంతరంగా సెమి రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్వహించేలా ప్రతిపాదనలను ఉన్నతాధికారుల నుంచి రావడంతో మిర్యాలగూడ మండలం చింతపల్లి శివారులోగల సర్వే నెం.884లో 20 నుంచి 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించేందుకు రెవెన్యూ అధికారులు సమాయత్తం అవుతున్నారు. సమీకృత గురుకుల పాఠశాలకు సంబంధించి భూ కేటాయింపులు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన వివరాలను పూర్తి చేసి త్వరలో ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు సమాచారం.

చెరువు భూములను ఆక్రమిస్తే చర్యలు

- ఆర్డీఓ శ్రీనివాసరావు

నవతెలంగాణ- మిర్యాలగూడ



డివిజన్ పరిధిలో ఉన్న చెరువు భూములను ఎవరైనా ఆక్రమిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని కార్యాలయంలో రెవెన్యూ, ఐబీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్ పరిధిలోని పలు చెరువుల భూములు అన్యాక్రాంతమైనట్లు ఫిర్యాదులు వస్తున్నందున ఆయా చెరువుల్లో సర్వే చేసి హద్దు రాళ్లను పాతాలని అధికారులకు సూచించారు. తొలుత యాద్గార్‌పల్లి పందిర్లపల్లి చెరువుకు హద్దులు నిర్ణయించి సిమెంట్ స్తంబాలను పాతాలన్నారు. ఆక్రమణలో ఉన్న స్థలాల్లో నిర్మాణాలు ఉంటే నోటీసులు అందచేయాలన్నారు. తిరిగి ఈనెల 26న నిర్వహించే సమావేశంలో చేపట్టిన చర్యలను వివరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, ఇరిగేషన్ డీఈ జనార్దన్, ఏఈ విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రైతు బీమా లేనటువంటి ప్రతి రైతు కూడా బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టా భూమి కలిగినటువంటి ప్రతి రైతు కూడా అర్హులని రైతు బీమా కొత్త పాలసీ 14- 8- 2024 నుండి ప్రారంభం అవుతుందని మండలంలోని మూడు కస్టర్లలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. 28 -6 -2024 సంవత్సరం వరకు రైతు పట్టా పాస్ బుక్కు ఎమ్మార్వో డిజిటల్ సంతకం కలిగినటువంటి ప్రతి రైతు కూడా అర్హులని తెలిపారు. ప్రతి రైతు కూడా తమ పట్టా పాస్క్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ,నామిని ఆధార్ జిరాక్స్ వంటి పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.



గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్

- నల్లగొండను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం : ఎస్పీ

నవతెలంగాణ- మునుగోడు

గంజాయిని విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు . శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బొల్లం వెంకటేష్, కనగల్ మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన దోటి రామరాజు హైదరాబాద్ లోని ధూల్ పేట్‌కు చెందిన గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర 5 ప్యాకెట్లు లలో 200 గ్రాములు రూ. 2 వేల చొపున మొత్తం రూ.10 వేల గంజాయిని కొనుగోలు చేశారు. మండల కేంద్రంలోని లక్ష్మీదేవి గూడెం కు వెళ్లే రోడ్డు పక్కలోని పశుల సంత లోని రేకుల షెడ్డులో మునుగోడు మండల కేంద్రానికి చెందిన అరునెల్లి వికాస్ వర్ధన్ అలియాస్ డాన్ , కొంపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల లింగస్వామి, గుర్రంపోడు మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన పురం గణేశ్ తో విక్రయించేందుకు వచ్చి షెడ్డులో కూర్చున్నారు పక్కా సమాచారం తెలుసుకున్న మునుగోడు ఎస్సై వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో కలిసి పట్టుకోగా విచారణలో ఐదురు నిందితులు పట్టుబడ్డారు . వారి నుండి సుమారు 1000 గ్రాములు గంజాయిని, 4 సెల్ ఫోన్ లు, గంజాయి బైకులను స్వాధీనం చేసుకున్నారు.

పల్లెల్లో పట్టణాలలో డ్రగ్స్ కు బానిస యువత పెడదారిలో వెళ్లి కుటుంబాలను వీధిపాలు చేస్తున్న కుటుంబాలకు రక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఎస్పీ తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, తాగినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి కేసును సేదించిన నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి , చండూర్ సీఐ ఎ. వెంకటయ్య ,మునుగోడు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు , సిబ్బంది రమేశ్, నర్సింహా, వెంకన్న, నాగేశ్వర రావు, ఆంజనేయులు, జానీ, మోహన్ లను ఎస్పీ అభినందించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

ఆదివారం | జులై 21, 2024 | www.navatelangana.com

ఆదర్శ పాఠశాలలో పేరెంట్,టీచర్ మీటింగ్



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం అనంతారంలో తెలంగాణ మోడల్ స్కూల్లో శనివారం పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు పాఠశాలలో భాగుస్తులే" అనే నినాదంతో సాగిన ఈ సమావేశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహభాగస్వామ్యులు కావాలని తీర్మానించారు. ఈ పేరెంట్-టీచర్ మీటింగ్‌లో సంబంధిత క్లాస్ టీచర్స్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరికి గృహజ్యోతి అందించాలి

నవతెలంగాణ-మునగాల



అర్హులైన ప్రతిఒక్కరికీ గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం గణపవరం గ్రామంలో పార్టీ శాఖా సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో గృహజ్యోతి కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి గ్యాస్ సబ్సిడీని అందించాలని సూచించారు. 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ పూర్తిస్థాయిలో అమలుకావడం లేదన్నారు. ఈ సమావేశంలో చందా వెంకటేశ్వర్లు, మాచిరెడ్డి వెంకట్‌రెడ్డి, వేల్పుల అంజయ్య, గొల్లపూడి కనకయ్య, పగిళ్ల సైదులు,మాజీ సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

జిల్లాలో కురుస్తున్న ముసురు

- జిల్లాలో 218.7 మిల్లీ మీటర్ల వర్షం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368,
- మూసి డ్యామ్ పరిశీలించిన కలెక్టర్,
- అత్యవసర సమయంలో 100 కు ఫోన్ చేయాలి :ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారడంతో వానలు దంచికొడుతున్నాయి. దీంతో గత రెండు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా జలాశయాలు, కాల్వలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. వాయుగుండం నేపథ్యంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇకపోతే జిల్లాలో గత శుక్రవారం సాయంత్రం నుండి శనివారం రాత్రి వరకు కూడా వర్షము పడుతుండడంతో ముసురు అలుముకుంది. గత కొన్ని రోజులుగా వర్షాలు మొఖం చాటేయడంతో పంటలు వేసుకున్న రైతులు అవస్థలు పడ్డారు. అదేవిధంగా జిల్లాలో చెప్పుకోదగ్గ భారీ వర్షం కురిసిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల నుండి ఆదివారం వరకు వర్షం కురుస్తూనే ఉంది. నిరంతర వర్షంతో ప్రజలు, రైతులు ఆనందోత్సవం తో ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 218.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ప్రధానంగా మునగాల మండలం లో 17.5 అధికశాతంలో వర్షపాతం నమోదు కాగా తక్కువ స్థాయిలో చింతలపాలెం మండలంలో 4.5 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. ఈ క్రమంలో జిల్లాలో కురిసిన వర్షపాతంను పరిశీలిస్తే...చివ్వేంల మండలంలో 15.4,ఆత్మకూరు యస్‌లో 14.3, నడిగూడెం మండలంలో 13.8, జాజిరెడ్డిగూడెంలో 13.3, నాగరం మండలంలో 12.7,తిరుమలగిరిలో 12.0, చిలుకూరు మండలంలో 12.0, సూర్యాపేట మండలం లో 10.5, మద్దిరాలలో 9.7, నూతన్‌కల్‌లో 8.3, గరిడేపల్లిలో 8.2,కోదాడలో 8.0,మోతె మండలం లో 7.9, పెన్ పహాడ్‌లో 7.3, హుజుర్‌నగర్‌లో 7.0, తుంగతుర్తి లో 7.0,అనంతగిరి లో 6.8, నెరేడుచర్లలో 6.5, మఠంపల్లిలో 5.7, మెల్లచెర్వులో 5.3, పాలకీడు మండలంలో 5.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినది. ప్రధానంగా రోజు మొత్తం కురుస్తున్న ఈ వర్షంతో కొంతమేర రైతులు ఊరట చెందుతున్నారు. అదేవిధంగా ఎక్కడ ప్రమాదాలు చోటుచేసుకోలేదని అధికారులు పేర్కొంటున్నారు. కాగా వర్షంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

మూసి డ్యామ్ పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్..

సూర్యాపేట మండలంలోని మూసి ప్రాజెక్టును కలెక్టర్ సందర్శించి నీటినిల్వలు, సామర్థతలను పరిశీలించారు. అదేవిదంగా గేట్ల పనితీరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పై ప్రాంతాలలో వరదలు పడుచున్నందున ఇరిగేషన్, రెవెన్యూ, పిఆర్ అలాగే పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368 కు కాల్ చేయాలని తేలిపారు. వర్షాల కారణంగా జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

అధిక వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు, రైతులు, వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చని సూచించారు. నీటి ప్రవాహం వద్దకు సెల్ఫీ ఫొటోస్ కోసం వెళ్ళవద్దని, ప్రమాదాల బారిన పడొద్దని హెచ్చరించారు.

పలు ప్రాంతాల్లో పర్యటించిన మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మాజీమంత్రి దామోదర్‌రెడ్డి పట్టణంలోని 35,19 వార్డుల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పరిష్కరించారు. మున్సిపల్ శానిటేషన్, హెల్త్ సిబ్బందితో కలిసి పట్టణంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు.ఈ క్రమంలో రానున్న రెండు రోజులు కూడా వర్షం కొనసాగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన గడ్డం యలమంచమ్మ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధురాలు గడ్డం యలమంచిమ్మ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు మండల పరిధిలోని వెలిదండ గ్రామంలోతెలంగాణ సాయుధ పోరాట యోధుడు గడ్డం లక్ష్మీనర్సయ్య భార్య గడ్డం యలమంచమ్మ సంతాపసభ యానాల సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆయన ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తన భర్త గడ్డం లక్ష్మీనారాయణ ప్రత్యక్షంగా పాల్గొనగా ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆ పోరాటంలో పాల్గొన్న వారికి భోజనాలు పంపుతూ ఆ పోరాటానికి ఆమె పరోక్షంగా సహాయ సహకారం అందించారన్నారు.వెలిదండ గ్రామంలో ఆనాడు జరిగిన దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గ్రామంలోని మహిళలను కూడగట్టి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన గొప్ప వ్యక్తి అన్నారు.వెలిదండ గ్రామంలో పార్టీ అభివృద్ధికి భార్యాభర్తలు కృషి చేశారన్నారు.నమ్మిన సిద్ధాంతం కొరకు కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగుతూ తుదిశ్వాస విడిచారని పేర్కొన్నారు.ఆమె ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,పారేపల్లి శేఖర్‌రావు, దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, ధనియాకుల శ్రీకాంత్,ఎం.ముత్యాలు, సిహెచ్ నరసయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు బంగారయ్య వెలిదండ శాఖ కార్యదర్శి కాశయ్య మండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్ బిక్షం నాయకులు వెంకటయ్య నందిగామ సైదులు మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న పాల్గొన్నారు.

నేడు సాయి దత్త మందిరంలో గురు పౌర్ణమి పూజలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గురుపౌర్ణమి సందర్భముగా జమ్మిగడ్డలోని శ్రీసాయిదత్త మందిరంలో ఉదయం నుండి ప్రత్యేక అభిషేకములు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు రవీంద్రబాబు, అర్చకులు రమణ శాస్త్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం నుండి ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి పురస్కరించుకొని గణపతి పూజ, కాగడ హారతి గురుపూజోత్సవ కార్యక్రమాలతో పాటు శ్రీసాయి సత్యవ్రతము వ్రతం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్రత అనంతరం అన్నప్రసాద వితరణ జరుగును. ఆదివారం జరిగే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురువుల అనుగ్రహం పొందగలరని కోరారు.

గడ్డం యలమంచమ్మకు జోహార్లు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు గడ్డం యలమంచమ్మకు జోహార్లు అని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో యోధురాలు తన భర్త గడ్డం లక్ష్మీనరసయ్యతో కలిసి దళానికి భోజనాలు సమకూర్చుతూ. గ్రామాల్లో జరుగుతున్న అరాచకాలను ఎప్పటికప్పుడు దళానికి చేరవేసి ,గ్రామాల్లో సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపిన భార్య భర్తలు ఎన్ని సమస్యలు ఎదురైనా నేటి వరకు సీపీఐ(ఎం)లో కొన సాగుతూ ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడిన యలమంచమ్మ మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆమె ఆశలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యానాల సోమయ్య, అంబటి బిక్షం, కాశయ్య, వీరయ్య, సైదులు రామారావు దుర్గయ్య బ్రహ్మం, వెంకన్న, హుస్సేను, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యాబోధన అందించాలి

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



విద్యార్థులకు మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సూర్యాపేట మండలంలోని టేకుమట్ల గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల అలాగే అంగన్వాడీ కేం ద్రాన్ని ఆక స్మికంగా తనిఖీ చేసి భోజనం, ఆహార పదార్థాలను పరి శీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని అలాగే అధ్యాపకులు విదులపట్ల నిబద్ధతతో ఉండాలని సూచించారు. వర్షాలు పడుచున్నందున ఎప్పడికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని అలాగే పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ వేణు గోపాల్, ఏఈ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్

- మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ రాములు

నవతెలంగాణ-తిరుమలగిరి



ఇచ్చినమాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ సారధ్యమైన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో అందించి దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఏనాడు వెనకడుగు వేయలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అమలు చేయడం వారితోనే సాధ్యమన్నారు. మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్, ఉచిత విద్యుత్ తో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం అందిస్తూ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అందించి దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. నియోజకవర్గంలో వేల కోట్లు రుణమాఫీ కావడంతో గ్రామ గ్రామాన సీఎం, మంత్రులు ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తూ, హర్షధ్వనులతో పండుగలు జరుపుకుంటున్నారన్నారు. అదేవిధంగా నిరుద్యోగ సమస్యకు పరిష్కారం డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ కు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్నింట గెలుపొందుతుందని, పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-మఠంపల్లి



కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పెద్దవీడులో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేకర్లతో మాట్లాడారు.షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలన్నారు. కేసీఆర్ రూ.35వేల కోట్లు రుమాఫీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6వేల కోట్లు మాత్రమే మాఫీచేసి సంబురాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.గ్రూప్ త్రీ పరీక్ష హైదరాబాద్‌కు పరిమితం చేయకుండా అన్ని జిల్లాలకు వర్తింపజేయాలన్నారు. ఆలస్యం చేయకుండా చేయకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ కుందూరు వెంకటరెడ్డి, చిలకా దేవాభిక్షం, రాజీవ్, ఆరాల నాగరాజు పాల్గొన్నారు.

నూతన టెక్నాలజీతో ముందడుగు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఇంజనీరింగ్ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు నూతన టెక్నాలజీలతో ముందడుగు వేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ముత్యాల రాజు, డైరెక్టర్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి టీజీఎప్‌సెట్ మొదటి విడత కౌన్సిలింగ్‌లో 300పైగా బీటెక్ అడ్మిషన్లు వచ్చిన సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లాస్ వర్క్‌తో పాటు వివిధ రంగాలలో విద్యార్థులకు నైపుణ్యత పెంపొందించుటకు ప్రతి సంవత్సరం 35 రకాల ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కొత్త టెక్నాలజీతో వర్క్ షాప్స్ నిర్వహించడం, ఇండస్ట్రియల్ విజిట్స్ చేపట్టడం జరుగుతుందన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 200 మందికి పైగా విద్యార్థులకు ఉన్నత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ ఇప్పించడం జరిగిందన్నారు. అలాగే బ్లడ్ డొనేషన్ క్యాంపులు, యాంటి డ్రగ్స్ సదస్సులు, పర్యావరణపరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థలో చెరువు తూము... పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు తూము కు సంబంధించిన గేటు శిథిలావస్థకు చేరి పక్కకు పడిపోవడంతో చెరువుకు గండి పడే అవకాశం ఉందని పలువురు రైతులు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు ఈ చెరువు కింద సుమారు 500 ఎకరాల వరకు సాగు భూమి నుండి రైతులు పూర్తిగా చెరువు నీటిపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో చెరువులోకి నీరు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి తూము గేటును మరమ్మతు చేయాలని రైతులు పనికర యాదగిరి, సంఘపాక మల్లయ్య బేతు లింగయ్య కందుకూరి వీరస్వామి, రెడ్డిమల్ల ప్రభాకర్,కందుకూరి శంకర్ కోరుతున్నారు.సంబంధిత ఇరిగేషన్ శాఖ తో పాటు రెవిన్యూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చెరువు తూమును రిపేరు చేయకపోవడంతో శిథిలావస్థకు చేరిపోయిందని పలువురు రైతులు తెలిపారు. గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో వెంటనే తూముకు మరమ్మతులు చేయించి దానిగుండా కాలువలతో నీరు పొలాల్లోకి వచ్చే విధంగా చేయించాలని రైతులు కోరారు.

కులగణన చేస్తే ప్రభుత్వాలను మనమే శాసిస్తాం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవ నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



దేశంలో బీసీ కుల గణన జరిగితే ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు వస్తారని అందుకే ప్రభుత్వాలు బీసీ కుల గణన చేయడం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న చేపట్టిన బీసీ కుల గణన సాధన యాత్ర ముగింపు సభను శనివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో కుక్కలకు నక్కలకు లెక్కలున్నాయి కానీ జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు లెక్కలు లేవన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన మన వాటా రిజర్వేషన్లు మనకు దక్కాలంటే బీసీలంతా ఐక్యంగా ఒకటవ్వాలని పిలుపునిచ్చారు. దేశంలో కుల గణన చేపడితే 60శాతం పైగా ఉన్న బీసీలే ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు బీసీల లెక్కలు తేలిస్తే జనాభా దమాషా ప్రకారం మనకు రావాల్సిన 50శాతం.రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని బీసీల లెక్కలు తీయకుండా తొక్కి పడుతున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ గణన చేస్తామని ప్రకటించిన బీజేపీ అధికారంలోకి రాగానే మాట' మార్చి బిసి కులాల లెక్కలు తీస్తే దేశ సమగ్రత దెబ్బ తింటుంది కొత్త రాగం అందుకుందన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీసీ ప్రధాని బిసి కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా అగ్ర వర్ణాలకు రిజర్వేషన్లు పెట్టిన ఘనత నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేసి బీసీలకు సామాజిక న్యాయం జరగేలా చూడాలని లేదంటూ బిజెపి బీసీ వ్యతిరేక పార్టీగా నాటి మండల్ కమీషన్ నుంచి నేటి మోదీ ప్రభుత్వం వరకు చరిత్రలో మిగిలిపోతుందన్నారు. మన లెక్కలు తీయాలంటే మనం ఒక్కటి కావాలని మన వాట మనకు ఒక హక్కుగా దక్కాలంటే జెండాలను, పార్టీలను పక్కన పెట్టి పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ్మ జిల్లా గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, విక్రమ్, శ్యాం, గణేష్ చారి, బాలరాజు, తస్నీరు రాంప్రభు, మధు, జానయ్య శేఖర్, విజయకృష, డేవిడ్ గౌడ్, నాగమణి, అంజమ్మ, నరేష్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండాలి

నవతెలంగాణ-నూతనకల్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ఆదేశా లనుసారం ప్రజలను అప్రమత్తం చేస్తూ గ్రామస్థాయి అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండాలని తహసిల్దార్ శ్రీనివా సులు ఎంపీడీవో సునితలు పంచాయతీ కార్యదర్శులను రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ శిథిలమైన ఇండ్లలో ప్రజలను ఉండకుండా వేరే ప్రదేశాలకు తరలించాలని శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరగతి గదులకు విద్యార్థులు వెళ్లకుండా తాళాలు వెయ్యాలని విద్యుత్ తీగలు తెగిపోకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నీటి ప్రభావం వరద నుండి ప్రమాదం జరగకుండా వివిధ శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం మండల పరిధిలోని తాళ్ల సింగారం రామసముద్రం చెరువులోకి వస్తున్న వరదను పరిశీలించారు మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న గృహంలో నివసిస్తున్న ప్రజలను వేరే ప్రదేశంలోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ నాయక్ ఎంపీ ఓ శశికళ పంచాయత్ రాజ్ ఏఈ లావణ్య రెవెన్యూ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధిక వర్షాల దృష్ట్యా మండల వ్యాప్తంగా ప్రజలు, రైతులు, వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.అత్యవసర సమయాల్లో ప్రమాదం జరిగిన చోట వేగంగా స్పందించి సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, లేదా 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చు అని తెలిపినారు. నీటి ప్రవాహం వద్దకు సెల్ఫీ ఫొటోస్ కోసం వెళ్ళవద్దని ప్రమాదాల బారిన పడొద్దన్నారు. అధిక వర్షాల దృష్ట్యా శిథిలావస్థకు వచ్చిన నివాసలలో ఉండవద్దని, చేపల వేటకు వెల్లవొద్దని, చెరువులు, వాగులు వద్దకు వెళ్ళవద్దని, వాతావరణ తడిగా ఉన్నందున కరెంట్ స్థంబాల వద్దకు వెళ్ళవద్దని, ముట్టుకోవద్దని, సాధారణ ప్రజలు కరెంట్ రిపేర్ పనులు చేయవద్దన్నారు. వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తగా ఉండాలని, తడిచేతులతో మోటార్ స్విచ్ ఆన్ చేయకూడదని, వీలైతే కర్ర సహాయం తీసుకోవాలని అన్నారు.

ప్రజలు వాగులు జాగ్రత్తగా దాటాలి

నవతెలంగాణ-మునగాల



వాగులు దాటే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్ తెలిపారు. శనివారం తాడువాయి వాగును పరిశీలించారు. నిరంతరం కురుస్తున్న వర్షాలకు చెరు వులు నిండి వాగులు పొంగే అవి కాశం వుంటుందని గుర్తుచేశారు. శిథిలావస్థలో వున్న ఇళ్ళ లో ప్ర జలు నివాసం వుండరాదని సూ చించారు.అలాంటి పరిస్థితుల్లో ఎ వరైనా ఉన్నట్లయితే అధికారుల కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇబ్బందుల్లో వున్న వారిని సురక్షి తమైన ప్రాంతాలకు తరలిస్తామ ని చెప్పారు. స్థానిక గ్రామం పంచాయతీ భవనాలు కమ్యూనిటీ హాల్ లేదా పాఠశాలలో వసతి కల్పిస్తామని తెలిపారు. ఆపదలో వున్నవారు గ్రామ లేదా మండల అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.ఇంకా సాగర్ ఎడమ కాల్వకు ఈతకు గాని స్నానానికి లేదా చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళరాదని హెచ్చరించారు. వరద నీరు ప్రవహిస్తున్న రోడ్లు కల్వర్టులు జాగ్రత్తగా దాటాలన్నారు. వర్షాలకు కరెంటుస్తంభాలు ముట్టుకోరాదన్నారు. ప్రజలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు. మంచినీరు వేడి చేసి చల్లార్చుకొని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌లు రామారావు, గవ్వా రాధారెడ్డి, తాడువాయి పంచాయతీ కార్యదర్శి సతీష్, పాల్గొన్నారు.

రూ.లక్ష లోపు రైతులకు అందని రుణమాఫీ

నవతెలంగాణ-చిలుకూరు

లక్ష లోపు రైతు రుణమాఫీ అమలు చేసి రెండు రోజులు కావస్తున్నప్పటికీ ఇంకా రైతు ఖాతాలోకి జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శనివారం ఆయా గ్రామాల రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిలుకూరు పీఏసీఎస్ పరిధిలో లక్షలోపు రైతులు 28 26 కాగా ప్రస్తుతం రుణమాఫీ అయినదని, 1069 బేతవోల్ పీఏసీఎస్ పరిధిలో 2504 రూ.లక్ష లోపు రైతులు ఉండగా 700 మందికి రుణమాఫీ పూర్తైందన్నారు.పాలేఅన్నారం పీఏసీఎస్ పరిధిలో 1225 రైతులు ఉండగా 599 మందికి మాత్రమే ఇప్పటివరకు రుణమాఫీ అయినది మిగతా రైతులు ఆయా పరిధిలోని సహకార సంఘాలలో సీఈవోలు చిలివేరు లక్ష్మీనారాయణ ఎస్కే భాష,సఖి వెంకటేశ్వర్లు సంప్రదించగా ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలుపుతున్నారని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌ని సంప్రదించగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం రైతులు తమ ఆధార కార్డు,పట్టాదార్ పాస్ బుక్ తీసుకొని వస్తే ఎంక్వయిరీ చేసి విషయాన్ని తెలియపరుస్తామని రైతులు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఆర్డీఓ పీడీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని డీఆర్‌డీఓ ఎంఏ కృష్ణన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ ముఖ్య మస్టర్ రిజిస్టర్, ఎంబీ ఇష్యూ రిజిస్టర్ పరిశీలించి, అధికారులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు.రికార్డులను పరిశీలించారు.ఆలేరు మండలంలో పటేల్‌గూడెం జీపీ నర్సరీ,తెల్లాపూర్ హడా నుండి తెచ్చిన మొక్కల ఎదుగుదల, సంరక్షణ గురించి మాట్లాడారు.కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయత్ అధికారి సత్య ఆంజనేయప్రసాద్, ఎంపీడీవో ఎంఏ.సలీం, టీఏ రామచంద్రయ్య,పీఎస్ఈసీ మీనా, ఎఫ్ఏ శ్రీనివాస్,సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



నర్సింహుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహా స్వామిని ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి జస్టిస్ మౌషిమి భట్టాచార్య కుటుంబ సమ్మేతంగా శ్రీదర్శించుకున్నారు.వారికి దర్శన ఏర్పాట్లు గావించి దర్శనానంతరం కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కర్ రావు స్వామి వారి ప్రసాదం అందజేశారు.



ఉపాధ్యాయ ఉద్యమానికి బలరాం సేవలు చిరస్మరణీయం

- సంతాపసభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఉమ్మడి నల్లగొండ జిల్లా యూటీఎఫ్ పూర్వ మాజీ అధ్యక్షులు నల్లబెల్లి బలరాం సేవలు చిరస్మరణీయం అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ మండలకేంద్రంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన మాట్లాడారు.బలరాంతో గల ఉపాధ్యాయ ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేస్తూ ఉపాధ్యాయ ఉద్యమ నేత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పూర్వ అధ్యక్షులుగా పనిచేసిన నల్లబెల్లి బలరాంమరణం విషాధకరమన్నారు. వారి లేని లోటు ప్రజాతంత్ర అభ్యుదయ ఉద్యమాలకు తీరని లోటు అని మొదటినుండి సంఘంలో సభ్యులుగా చేరి తుదిశ్వాస వరకు క్రియాశీలక పాత్ర పోషిస్తూ సంఘం నిర్మాణంలో తనదైన శైలిలో అనేకమంది ఉపాధ్యాయులను ఉద్యమ కార్యకర్తలుగా తయారు చేశారన్నారు.మొట్ట మొదలు ఉద్యోగ ఆరంభంలో నారాయణపురం మండలం అధ్యక్షుడిగా తర్వాత జిల్లా కార్యదర్శిగా ,జిల్లా అధ్యక్షులుగా, జిల్లా గౌరవ అధ్యక్షులుగా అనేక బాధ్యతలు నిర్వర్తించి ఉపాధ్యాయులకు ఒక మోడల్‌గా నిలిచి అనేక త్యాగాలు చేస్తూ సంఘ నిర్మాణంలో ఎంతో కృషి చేశారని, ఆయనతో నాకు మంచి అనుబంధం ఉండేదన్నారు.ఆయన నాయకత్వంలో అనేక ఉద్యమాలలో ప్రధాన కార్యదర్శిగా కలిసి పని చేశామన్నారు.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పాఠశాలల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు.యూటీఎఫ్ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ బలరాం యూటీఎఫ్ సంఘానికి మంచి గుర్తింపును తెచ్చి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు తోడ్పడ్డారన్నారు.అధ్యయనం, అధ్యాపనం ,సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఏర్పడిన యూటీఎఫ్ సంఘాన్ని బలోపేతం చేయడమే కాకుండా హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే విధంగా ప్రోత్సహించారని తెలిపారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బలరాం చిరస్మరణీయులన్నారు.వారి నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలో జిల్లాలో అనేక రాష్ట్ర మహాసభలు దిగ్విజయంగా నిర్వహించాన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ బలరాం ఆశయ సాధన కోసం అభ్యుదయ ఉద్యమాలను భవిష్యత్‌లో కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఉపాధ్యాయులు ముందుండాలని కోరారు.ఈ సంతాప సభలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మిర్యాలదామోదర్, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్కెర్ల యాదయ్య, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధానకార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు అవ్వారి గోవర్ధన్,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే.యాకయ్య, టాప్రా నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్,టాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లింగాఅరుణ, తెలంగాణ గురుకుల విద్యాసంస్థల మాజీ కార్యదర్శి వెంకట్‌నర్సయ్య,చిట్యాల మాజీ జెడ్పీటీసీ పామనుగుండ్ల అచ్చాలు, యాదాద్రి భువనగిరి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లా కార్యదర్శి బొమ్మగాని ముత్యాలు, వెంకట్‌రెడ్డి, స్వామి,మల్లేశం నాయకులు కట్టా రమేష,దోనూరిబుచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి, దామోదర్, మోటేసత్తయ్య, యాదాద్రి జిల్లా నాయకులు కొండమడుగు నర్సింహా, సంఘంచౌటుప్పల మండల శాఖ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతుల కష్టాలు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని గోవింద్‌తండాలో సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నారన్నారు.దేశ చరిత్రలో రూ.2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు ధీరావత్ రాజేష్, యూత్ నాయకులు రమేశ్‌నాయక్,రవీందర్, సీతారాం, లచ్చీరాంనాయక్, రవీందర్, సుర్వినాయక్, మంగి, సురేష్, ముని, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నోటికాడి ముద్దను లాక్కున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-బొమ్మలరామారం



విద్యార్థుల నోటికాడి ముద్దను కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కుందని బీ ఆర్ఎస్ నాయకులు, విద్యాసంఘాల నాయకులు ఆరోపించారు.ఈవిషయమై శనివారం బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఎదుట నిరసన తెలిపారు.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ఈ గ్రామం నుండి ప్రారంభించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్పటి నుండి అల్పాహారం అందజేయడం లేదని, వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల నోటికాడి కూడును కూడా లాక్కుంటుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, గ్రామశాఖ అన్నారం గణేష్, మాజీ వైస్‌ఎంపీపీ కూకుట్ల శ్రీశైలం,సోషల్‌మీడియా కన్వీనర్ కోంద్ర సాయికుమార్, బీఆర్ఎస్వీ అధ్యక్షులు బాల్‌సింగ్, నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్,రాములు,మల్లేష్,పరుశరామ్, రాంబ్రహ్మం, శ్రీనివాస్‌చారి, నవీన్, భాస్కర్, అనిల్, సాయికుమార్, భాను, జమ్లాల్, బాల్‌సింగ్ పాల్గొన్నారు.

కేటీఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీమంత్రి కేటీఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. శనివారం ఆయన పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు.బీఆర్ఎస్ నాయకులు గవర్నర్‌ను కలవడానికి సిగ్గుం డాలన్నారు.అఅసలు గవర్నర్ వ్యవస్థపై బీఆర్ఎస్ నాయకులకు నమ్మకం ఉందా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్‌ను అనేక విధాలుగా కేసీఆర్ అవమానించారని మండిపడ్డారు.రాజ్‌భవన్ గేటు కూడా దాటకుండా గవర్నర్ ను అనేకసార్లు అగౌరవ పర్చారని, అలాంటి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించాలని గవర్నర్ ఆశ్రయించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో రాజ్యాంగంపై దాడి జరుగుతుందని బీఆర్ఎస్ నేతలంటున్నారని, తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా నియంతృత్వ పాలన చేసింది మీరు కాదా అన్నారు..రాజ్యాంగాన్ని ఖననం చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని మండిపడ్డారు. ఫిరాయింపులకు పాల్పడుతున్నారని, రాజ్‌భవన్ ముందు కేటీఆర్ గొంతు చించుకుంటున్నారని, పదేండ్ల పాటు ఆయన గొంతు ఎందుకు మూగబోయిందన్నారు. తెలంగాణలో ప్రతిపక్షాలే లేకుండా కేసీఆర్ చేయడానికి ప్రయత్నించినప్పుడు కేటీఆర్ మౌనవ్రతం పాటించారా అన్నారు. ఒక పార్టీలో గెలిచిన



ఎమ్మెల్యేలను మంత్రులు అదే రాజ్‌భవన్ లో ప్రమాణం చేయించినప్పుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదా, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను కనీసం సెక్రటేరియట్‌లోకి కూడా అనుమతివ్వకుండా అడ్డుకున్న చరిత్ర మీదన్నారు. హైదరాబాద్‌లో భయానక వాతా వరణాన్ని ప్రభుత్వం సృష్టించిందని కేటీఆర్ అంటున్నారని, అధికారం పోగానే హైదరాబాద్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయడానికి కేటీఆర్ కుట్రలు చేస్తున్నా రన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉందని, నగర ప్రజలకు ఇబ్బందులు లేవని, నిరుద్యోగుల డిమాండ్ల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. పదేళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను రోడ్ల మీదకు తీసుకొచ్చారని, రైతులకు బేడీలు వేసిన చరిత్ర మీ కేసీఆర్‌దన్నారు.తెలంగాణ ఇమేజ్‌నుదెబ్బతీయడానికి కల్వకుంట్ల చేస్తున్న కుట్రలు ఫలించవన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేటలో ఉచిత వైద్య శిబిరం

- శిబిరంలో చెవి, ముక్కు, గొంతు, కంటిపరీక్షలు

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 21న మండల కేంద్రంలోని మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి హాస్పిటల్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో ఉచిత కంటి, చెవి, ముక్కు, గొంతు వినికిడి పరీక్షలు, ఎండోస్కోపిక్ పరీక్షలు చేయనున్నట్లు ఈఎన్‌టీ వైద్య నిపుణులు డాక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని



కోరారు.కోబ్లేషన్ ద్వారా అమెరికా టెక్నాలజీతో నొప్పి లేకుండా, రక్తం పోకుండా ఆపరేషన్, టాన్సిలెక్టమీ, ఎడినాయిడెక్టమీ, గురక శాశ్వత నివారణ ఆపరేషన్, స్వరపేటిక కణతుల ఆపరేషన్, చెవిలో వినికిడి పరీక్ష,ముక్కులో కండరాలు తగ్గింపు, కొండనాలుక తగ్గింపు, జర్మని మైక్రోస్కోప్ ద్వారా చెవి ఆపరేషన్, రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి హాస్పిటల్ లేజర్ సెంటర్ అత్యాధునిక పరికరాల ద్వారా అనుభవజ్ఞులైన డాక్టర్ల ద్వారా వైద్య సేవలు నిర్వహిస్తామన్నారు. రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి హాస్పిటల్ నందు కన్ను, చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు చేస్తామన్నారు.పిల్లలు,పెద్దలకు అన్ని రకాల కంటిపరీక్షలు చేస్తామన్నారు.

శ్రీ భవన ఋషి పద్మశాలి సంఘం అధ్యక్షులుగా పున్న రమేశ్

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం శ్రీ భవనఋషి పద్మశాలి సంఘం సమావేశ నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గంతో ఆలిండియా పద్మశాలి సంఘం సభ్యులు ఇడెం శ్రీనివాస్, మాజీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి రంగయ్య ప్రమాణ స్వీకారం చేయించారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా కొంగరి నిరంజన్, అధ్యక్షులు పున్న రమేష్, ఉపాధ్యక్షులు గంజి దశరథ, ఉపాధ్యక్షులు అంకంపాండు, ప్రధాన కార్యదర్శి రావిటి సతీష్, సహాయ కార్యదర్శులుగా వనం వెంకటేశం, రుద్ర సురేష్, కోశాధికారిగా దూలం గోపాల్, సంస్కృత కార్యదర్శిగా మిర్యాల రాఘవేంద్ర, కార్యవర్గ సభ్యులు చిందం ఉమాకాంతం, వనం స్వామి, ముషం సైదులు, గంజి చెండమ్మ, రంగయ్య, పున్న నవ్యలక్ష్మీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపసర్పంచ్ రవ్వ అనసూయ ఇస్తారి, జిల్లా మహిళా డైరెక్టర్ బోడలక్ష్మీ, చేనేత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం, పరిసర ప్రాంతాలలో, మండలంలోని పలు గ్రామాల ప్రధాన కూడళ్లా వద్ద, షాపులలో, దుకాణ యజమానులు, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై జి వెంకటశ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో వేణు కాంప్లెక్స్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్యాంకు గల్లి, మెయిన్ రోడ్డుపై దుకాణ యజమానులకు సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి వివరించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు వేసుకోకపోతే నోటీసులు జారీ చేస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటూ 15 వేల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ జైపాల్ ,సైదులు పోలీస్ సిబ్బంది, షాపు యజమానులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కక్కిరేణిలో అమ్మమాట అంగన్వాడీ బాట

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈ నెల 15 నుండి 20 వరకు నిర్వహిస్తున్నా అమ్మా మాట అంగన్వాడి బాట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ ఉమాదేవి, ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత మురళి కృష్ణ మాట్లాడుతూ మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి, నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే వీలుగా పిల్లల భవిష్యత్ తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి రూపొందించబడిందన్నారు.ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుధా, యశోద, మల్లిక, ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, సామాజిక కార్యకర్త వేముల సైదులు, బడే సత్తయ్య, కృష్ణ, అనసూర్య, దనమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులతో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భద్రాచలం నుండి గౌరెల్లి రోడ్డు విస్తరణలో భూమిని కోల్పోతున్న భూనిర్వాసితులతో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి 82 మంది భూ నిర్వాసితులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలపరిధిలోని జగత్‌పల్లి,పిల్లాయిపల్లి గ్రామాల పరిధిలో భూమి కోల్పోతున్న రైతుల అభిప్రాయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. జగత్‌పల్లి, పిల్లాయిపల్లి గ్రామాల రైతులు మాట్లాడుతూ 57 మంది పిలాయిపల్లి రైతులు నుండి 30 ఎకరాల భూమి, జగత్‌పల్లి రైతుల నుండి 10 ఎకరాలు భూమి భద్రాచలం గౌరెల్లి నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భూములు రైతులు కోల్పోవాల్సి వస్తుంది.జగత్‌పల్లి పిలాయిపల్లి గ్రామాల రైతులు భూమి ప్రభుత్వంరూ. 24 లక్షల నష్టపరిహారం రంగారెడ్డి జిల్లాలో భూ నిర్వాసిత రైతులకు.ప్రభుత్వం రూ.44 లక్షలు ఉండడం పిల్లాయిపల్లి గ్రామానికి రంగారెడ్డి జిల్లా గ్రామానికి దగ్గరలో ఉండడం రైతుల భూముల నష్టపోవడం వల్ల ప్రభుత్వం పునరాలోచన చేయాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు.భూనిర్వాసితులకు 24 లక్షల రూపాయలు ఇస్తామనడంతో మా గ్రామంలో గాని, చుట్టుపక్కల గ్రామాలలో గాని ఈ రేటు ఎక్కడాలేదని, సుమారు ఎకరం 80 లక్షల రూపాయలు ఉండడంతో భూములు కోల్పోవడం వల్ల నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రూ. 24 లక్షలకు ప్రభుత్వానికి ఇచ్చి రూ.80 లక్షలు పెట్టి కొనడం సాధ్యం కాని విషయమని వాపోయారు.ప్రభుత్వం పునర ఆలోచన చేసి కనీసం నష్టపరిహారం అందించినట్టయితేనే మా భూములు ఇస్తామని రైతులు ముక్తకంఠంగా చెప్పారు.ఈ ప్రాంతం రైతులు ఉన్న కొద్ది భూములలో వ్యవసాయం చేసుకొని జీవనాధారం పొందుతున్నారు.భూములు ఇచ్చి మేము ఏం చేయాలి ప్రభుత్వం ఇచ్చే రేటు మాకు ఎక్కడ భూమి దొరికే పరిస్థితి లేదన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

హైటెక్స్‌లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ఎగ్జిబిషన్



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఫిక్కీ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్స్‌లో ఏర్పాటుచేసిన పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్ ఇక్కత్ ఎగ్జిబిషన్‌లో శనివారం నటి టీవీ యాంకర్ శ్రీమతి సుమ కనకాల ప్రారంభించారు. పుట్టపాకకు తలమానికమైన ప్రత్యేకంగా తయారు కాబడిన తేలియా డబుల్ ఇక్కత్ దుపట్టాను సుమ కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత వస్త్రాలు నూతన డిజైన్లతో, వివిధ రంగులతో అందమైనవస్త్రాలు తయార వుతున్నాయన్నారు. నేత వస్త్రాలను ఆదరించాలన్నారు. వినియోగదారులందరూ కొనుగోలు చేయాలన్నారు. పుట్టపాక నేతవస్త్రాల స్టాల్ నిర్వహిస్తున్న పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ అధ్యక్షులు సామల విజయలక్ష్మి భాస్కర్, కార్యదర్శి గజం పుష్పలత వెంకటేష్, కోశాధికారి పానుగంటి పద్మ వెంకట్రావు వ్యాపారరంగంలో మహిళలను ప్రోత్స హిస్తున్న తాజా మాజీ సర్పంచ్ సామల భాస్కర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో శనివారం అభిమానుల సమక్షంలో ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వాస్పత్రిలో, డయాలసిస్ సెంటర్‌లో పండ్లు పంపిణీ చేశారు.పట్టణంలోని జాతీయరహదారిపై కార్లతో ర్యాలీగా సాయిబాబా గుడి వరకు వెళ్లారు. అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకాష్ గార్డెన్ ఆవరణలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి, గజమాల వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గార్డెన్ ప్రాంగణమంతా అభిమానులు కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ అనురాధ, పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం, వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేశం,గంగుల శ్రీనివాస్, కౌన్సిలర్లు బేతిరాములు, జూకంటి శ్రీకాంత్, కందుల శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రచ్చరామ్ నర్సయ్య,కల్లుగీత పారిశ్రామిక సహకారసంఘం అధ్యక్షులు ఘనగాని శంకర్, మాజీ జెడ్పీటిసి బొట్ల పరమేశ్వర్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, పీఏసీఎస్ డైరెక్టర్ బిసా కృష్ణంరాజు,పార్టీ నాయకులు కోరుకోప్పుల కిష్టయ్య,పోరెడ్డి శ్రీనివాస్, మాదాని దిలీప్,గడ్డమీది రవీందర్, దయ్యాల సంపత్, మోరిగాడివెంకటేష్, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, మైదం రంగయ్య, మొరిగాడి అశోక్, కంతిమహేందర్,జల్లి నర్సింహులు, కర్రె అశోక్, మోర్తాల రమణారెడ్డి, బీజాని మధు, పత్తి



వెంకటేష్,బెదరకోట దుర్గేష్, జూకంటి ఉప్పలయ్య,కర్రె వెంకటయ్య,కుతాటి అంజన్ కుమార్ సిసా మహేశ్వరి, మొరిగాడి సుజాత, కటకం మల్లేశం, పూల శ్రవణ్, చింటూ, బన్నీ, ఫయాజ్, మహమూద్, సీసా సత్తయ్య పాల్గొన్నారు.

శ్రీశైలం దేవస్థానం ఆవరణలో ఆలేరు మహిళల శ్రమదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శ్రీశైల దేవస్థానం ప్రాంగణంలో ఆలేరు పట్టణానికి చెందిన మహిళలు, ఆలయ పరిసరాలు శుభ్రం చేస్తూ శ్రమదానం చేస్తున్నారు.ఆలయ పరిసరాలు శుభ్రపరుస్తు, భక్తులకు సేవలందిస్తున్నారు.. అన్నప్రసాద సత్రంలో, అన్న ప్రసాదానికి వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ సేవలో పాల్గొన్నారు.ఆలేరు మహిళలు ఈ సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో భక్తులకు సేవ చేసే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ ఉషాకీర్తి, శైలజ,విజయ, రామ, మమత, కళావతి, నర్మద, పద్మ, ప్రమీల, కే.సత్యనారాయణ,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిరివేణికుంటలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని సిరివేణికుంట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శంకర కంటి ఆస్పత్రి నానక్‌రామ్‌గూడ (శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్), జిల్లా అంతత్వ నివారణ సంస్థ,సురేఖ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ పీర్జాదిగూడ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కంప్యూటర్‌చే ఉచిత ప్రాథమిక కంటిపరీక్షలు నిర్వహించారు.50 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 09 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్లు, వీరికి త్వరలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని క్యాంపు నిర్వాహకులు డాక్టర్ తవుటం ఉమామహేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది శ్రీకళ, కోఆర్డినేటర్ బాలరాజు, ఎండి మాజీద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, మాజీ గ్రామసర్పంచ్ పగడాల అనిత వెంకటేష్, కారోపర్ నరేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్ల ద్వారా మంచినీరందించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దివీస్ పరిశ్రమ వారు ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ డిమాండ్‌చేశారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాలరంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సమావేశం ఆకుల ధర్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రజలకు మంచినీటి వసతి కల్పిస్తూ దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంటు ఏర్పాటుచేశారని తెలిపారు.దివీస్ వారు ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్ల ద్వారా మంచినీరు అందించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు.ఈ సమావేశంలో నాయకులు బత్తులదాసు, బొడ్డుఅంజిరెడ్డి, ఎర్రఊషయ్య, బొడ్డురాజు, బాతరాజుదశరథ, మల్లేశ్ పాల్గొన్నారు.



వర్షాలకు అప్రమత్తంగా ఉండండి

- జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎస్.శోభారాణి శనివారం పర్యటించి రాష్టంలో కురుస్తునన భారీ వర్షాల వలన జరుగు విపత్తుల దృష్ట్యా ముందస్తూ చర్యలుతీసుకునేందుకు గ్రామంలో పర్యటించి చర్యలు చేపట్టారు. గ్రామాలలో శానిటేషన్ చేయంచుట, వాటర్ పైపులు లీకేజీ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు.సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్‌ఫౌడర్, ఆయిల్ బాల్స్ స్టాక్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి నీళ్ల పోశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.ప్రమోద్‌కుమార్,మండల పంచాయతీ అధికారి కే.నరసింహారావు ఏఈఓ,ఏపీవో,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మత్స్యకార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మత్స్య కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చెక్క వెంకటేష్, జిల్లా ప్రధానకార్యదర్శి అన్నెమైన వెంకటేశం శనివారం కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య కార్మికులకు ఉచితంగా చేతివలలు, వాహనాలు ఇచ్చి ఆదుకోవాలని, చెరువులలో పూడికలు తీసి పెద్దగా చేయాలన్నారు.నూతన సొసైటీ సభ్యత్వం చేయాలని కోరారు. ఉచిత చేపపిల్లలు ఇవ్వాలని కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. సంఘాల సభ్యులు చనిపోతే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ రాష్ట్ర నాయకులు మొలగాని సత్య నారాయణ, కల్లెం కృష్ణ, మత్స్య జిల్లా అధ్యక్షులు ఈగల లింగం, సింగర్తి శంకర్, పుల్లూరి పద్మ, తుమ్మల జ్యోతి, సోమేశ్వరి, అంజయ్య, మల్లేష్ ఉన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన భిక్షమయగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌను

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి శనివారం ఎర్రవెల్లిలోని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేసీఆర్ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.



ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపూడి వెంకటరామిరెడ్డి, ఇతరులు కేసీఆర్ కలిసిన వారిలో ఉన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రక్తదానంతో ప్రాణదానం చేసినట్లు అవుతుందని, మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారము ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా, రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రకాష్‌గార్డెన్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ అపదలో ఉన్న ఎంతోమందికి సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. సంస్థ అధ్యక్షులు పులిపాలపుల మహేష్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



పోలీస్ బెటాలియన్ రద్దయ్యేన?

- తెలవనట్టే ఉంటున్న అధికారులు
- మరో చోట భూమి ఇస్తానంటున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలోని సర్వే నెం.255లోని ఎర్రమట్టిగుట్ట ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పోలీస్ బెటాలియన్ ను(శిక్షణా కేంద్రం) ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీలు,బాధిత రైతులు



చేపడుతున్న ఆందోళనా కార్యక్రమాలు ఉధృతమవుతున్నాయి. లోలోపల ఫైళ్లను ప్రభుత్వ, పోలీసు ఉన్నతాధికారులకు అందజేసిన స్థానిక అధికారులు మాత్రం తమకేమీ తెలవదన్నట్టుగా పైకి నటిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

సర్వే నెం.255 లో మొత్తం ఎకరాల భూమి ఉండగా అందులో 2.20 ఎకరాల్లో గాంధీనగర్‌తండాను నిర్మించారు. ఆ తండాలో 50 నుంచి 60 కుటుంబాలకు చెందిన గిరిజను జీవిస్తున్నారు. ఇటీవల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 11 ఎకరాలు కేటాయించారు. మిగిలిన 130.20 ఎకరాల్లో సుమారుగా 130 మంది రైతులు 3 ఎకరాల నుంచి 20 గుంటల వరకు కబ్జాలను కలిగి సాగు చేసుకుంటున్నారు.1970-71, 1998-99లో మొదట 43 మందికి అసైన్మెంట్ సంవత్సరంలో 16 మందికి 15.30 ఎకరాలు, 2006 లో మూడెకరాలకు పట్టాలిచ్చారు.1981-82 పహానిలో 15.20 ఎకరాలు కు 15 మంది పట్టాదారులుగా పేర్లు నమోదు చేశారు. మిగిలిన 128.35 ఎకరాలు పోరంబోకు గవర్నమెంట్ రికార్డు నమోదు చేశారు.2016-17 పహాని ప్రకారం144.15 ఎకరాల్లో 105 మంది రైతులు ఉన్నట్టు రికార్డు నమోదయింది.2001-02 పవనిలో 102 మందికి సంబంధించిన పేర్లు మాత్రమే నమోదు చేశారు.ఆన్‌లైన్ రికార్డు ప్రకారం ప్రస్తుతం 63.37 ఎకరాల్లో 43 మంది రైతులు మాత్రమే భూములను సేద్యం చేస్తున్నారని రికార్డు నమోదు చేశారు. వీళ్లకు మాత్రమే నూతన పాసుబుక్కులు అందజేశారు. రైతుబంధు వర్తింపజేస్తున్నారు. 83.24 ఎకరాలకు సంబంధించిన 62 మంది రైతులు 20 ఏండ్లు ఎలాంటి సేద్యం చేయడం లేదని, గుట్టలో పెద్దపెద్ద రాళ్లతో కూడిన ప్రాంతంగా ఉందని వీళ్ల అసైన్మెంట్ పట్టాలు రద్దు చేయాలని రివ్యూ అనుమతి కోరుతూ 2020 జూన్ 20న అప్పటి తహసీల్దార్ వి.బ్రహ్మయ్య లేఖ నెం.1555/2017 ప్రకారం చౌటుప్పల్ ఆర్డీవోకు నివేదిక అందజేశారు. ఇది తెలుసుకున్న రైతులు అప్పటినుంచి కబ్జాలో ఉన్న రైతులందరికీ ఆన్‌లైన్ పట్టాలు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కలవని ఎమ్మెల్యే లేరు. మునుగోడు ఉపఎన్నికల హామీలో భాగంగా అప్పటి ఎమ్మెల్యే కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల అనంతరం చొరవ తీసుకుని కబ్జాలో ఉన్న రైతులందరికీ ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అప్పటికే మూడుసార్లు సర్వే చేసిన రిపోర్టు సిద్ధంగా ఉన్నప్పటికీ మరోమారు సర్వే చేయించిన కలెక్టర్ ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసేందుకు ప్రొసిడింగ్ సైతం ఇచ్చినట్లు తెలిసింది. ఇంతలోనే తిరిగి మళ్లీ 2023 సాధారణ ఎన్నికలు రావడంతో ఈ ప్రక్రియ అధికారులు నిలిపేశారు.



ఇంతలోనే రాష్ట్రానికి రెండు పోలీసు బెటాలియన్లు మంజూరు కావడంతో హైదరాబాదుకు 50 కిలోమీటర్ల దూరంలో హైవేకి అత్యంత సమీపంలో గల ప్రభుత్వ వివరాలను కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ అన్ని జిల్లా కలెక్టర్లకు లేఖలు పంపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు మండల కేంద్రంలో సర్వే నెం.255 లో 144.15 ఎకరాలు సిద్ధంగా ఉందని, కేవలం 43 మంది రైతులు 45 ఎకరాల్లో మాత్రమే సాగులో ఉన్నారని పోలీసు,రెవెన్యూ రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదికలకు పంపినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో పోలీసు ఉన్నతాధికారులు అధికారులు బెటాలియన్ ఏర్పాటుకు అనువైన ప్రాంతంగానే సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిసింది.పోలీసు ఉన్నతాధికారుల సైతం సర్వేనెం.255 లోని ఎర్రమట్టిగుట్ట,192లోని గాడికొండ ప్రాంతాలను పరిశీలించి వెళ్లినట్టు తెలుస్తుంది. సర్వేనెంబర్ 192లోని గాడికొండగుట్టపై బెటాలియన్‌కు సంబంధించిన డీజీపీ కార్యాలయాన్ని నిర్మించాలని, అక్కడి నుంచి సర్వేనెం.255 ఏర్పాటు చేయనున్న బెటాలియన్ క్యాంప్ వరకు సర్వేనెం.224 నక్కలబోర్డు గుట్ట మీదుగా రోడ్డు నిర్మాణం చేసేందుకు పోలీసు శాఖ ఉన్నతాధికారులు ప్రణాళికల రూపొందించినట్లు తెలుస్తుంది. ఇదే ప్రణాళికతో పోలీసు శాఖ ముందుకు వెళ్లదలిస్తే ప్రజా ఉద్యమాలు అడ్డుకునేనా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉద్యమాలతో బెటాలియన్ ఆగేనా అని చర్చ జరుగుతుంది. స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం భూ నిర్వాసితులకు మరోచోట భూమి ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని బహిరంగంగానే చెప్తున్నారు.

ఘనంగా కాళీకామాత శోభాయాత్ర

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో కాళీకామాత దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకొని శనివారం అమ్మవారి ఉత్సవ విగ్రహ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం వద్ద పూజల అనంతరం నగర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ఒడిబియ్యం నింపుట, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .డప్పు దరువులతో మహిళ భక్తులచే అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవ విగ్రహము కాళికామాత దేవాలయానికి తీసుకురావడం జరిగింది. కార్యక్రమంలో రాఘవ రెడ్డి, గాజుల సుకన్య, కందాల బిక్షం రెడ్డి, కాళికామాత దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మదేవర శంకర్, శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్, గాజుల శ్రీను కందల నారాయణరెడ్డి , వై వై రెడ్డి, దికొండ ప్రకాష్, కొండేటి శ్రీను పరమేష్, పగిళ్ల వెంకన్న, యాదయ్య, యాదగిరి, శ్రీనివాస్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండ ఎర్రజెండా

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందని సీపీఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి మహమ్మద్ సయ్యద్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ పార్టీ మండల నిర్మాణ సమావేశం ఈ నెల 21న ఉదయం పది గంటలకు పార్టీ కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు. ఎన్నికల హామీలు సమగ్రంగా అమలు జరిపినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా మన్ననలు పొందుతుందన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లపట్ల వెంకన్న, ఏఐటీయూసీ నాయకురాలు బంటు రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రతిపాదన సరికాదు

నవ తెలంగాణ-నకిరేకల్

అంగన్ వాడీలను ప్లేస్కూల్స్ గా మార్చి మూడవ తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కానందున వెంటనే విరమించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు టి. నరసింహమూర్తి ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించతగినదని, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచరు, సబ్జెక్టుకు ఒక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని సూచించారు.

లారీ ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ- చిట్యాల టౌన్

లారీ ఢీకొని మహిళ మృతిచెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం పట్టణంలోని వనిపాకల రోడ్డులో జరిగింది.పందిశెట్టి సుగుణమ్మ (68) అనే మహిళ చిట్యాల పట్టణంలోని వనిపాకల రోడ్డులో గల తన బంధువుల ఇంటికి వెళ్లి శుక్రవారం సాయంత్రం తిరిగి ఇంటికి వెళుటకు చిట్యాల హైస్కూల్ ఎదురుగా నేషనల్ హైవే రోడ్డును కాలినడకన దాటుతోంది. అదే సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళుచున్న కంటైనర్ లారీ ఢీ కొట్టింది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో కామినేని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అదేరోజు రాత్రి మృతిచెందింది. ఆమె కుమారుడు సంగిశెట్టి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.సైదాబాబు తెలిపారు.



రుణమాఫీ సమస్యల పరిష్కారాని ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పంట రుణ మాఫీ అమలుకు సంబంధించి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. కాల్ సెంటర్ సెల్ నెంబర్ 7288800023 కి ఫోన్ చేసి రైతులు తమ సమస్యకు పరిష్కారం పొందవచ్చును. రైతులు పై నెంబర్ కు ఫోన్ చేసినప్పుడు రైతు ఆధార్ నెంబర్ తెలియచేయవలసి ఉన్నది. ఈ కాల్ సెంటర్ నెంబర్ మాత్రమే కాకుండా ఇద్దరు వ్యవసాయ అధికారులు 7288800016, 7288800017 ఫోన్ నెంబర్లకు కూడా ఫోన్ చేసి ప్రస్తుత స్థితి, పరిష్కార మార్గము తెలుసుకోవచ్చు. మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారికి ఫోన్ ద్వారా కానీ లేదా స్థానికంగా కలవడం ద్వారా కానీ రైతు పిర్యాదులకు పరిష్కారం పొందే అవకాశం ఉంది. సూచించిన ఫోన్ నెంబర్లకు రైతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకునే అవకాశాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కల్పించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సాధారణమని మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి అన్నారు. మండలంలోని మర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొన్ని రోజులుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్ చారి, చంద్రమౌళి, విజయలక్ష్మి, బాలసుబ్రమణ్యం, సైదులు,యామిని అబ్దుల్ ముబీన్ లకు శనివారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా మర్యాల పాఠశాలకు వివిధ పాఠశాలల నుంచి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు సిద్ధులు, రాజు, శోభ, నాగజ్యోతి, శ్రీధర్, స్వరూపం, రాణి, సుష్మ, సుజాత, శ్రీదేవి, గోపాల్‌లకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రైతులకు మాట ఇచ్చిన ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకులు జాల మల్లేష్ యాదవ్ అన్నారు.చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి శనివారం పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం వెంకట్‌రెడ్డి మాజీ వార్డు సభ్యులు మునగాల శివాజీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మారసాల శ్రీకాంత్, ఎన్నపల్లి ముత్తిరెడ్డి,ఎన్నపల్లి రవీందర్‌రెడ్డి,కొంతం శేఖర్ రెడ్డి,మారసాల రాములు రైతులు మునగాల వెంకట్‌రెడ్డి,గండికోట లింగయ్య పల్లె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బెటాలియన్‌ను మరోచోటికి మార్చాలి

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రంలోని సర్వేనెం.255లో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన పోలీస్‌శిక్షణ శిబిరం(బెటాలియన్)ను మరోచోటికి మార్చాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి కోరారు.శనివారం ఆపార్టీ ఆధ్వర్యంలో బాధిత రైతుల తో కలిసి ఈ భూములను పరిశీలించారు.బాధిత రైతులతో మాట్లాడే వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలకేంద్రానికి సమీపంలో ఉన్న సర్వేనెం.255 లో మొత్తం 144.15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు.అందులో 2.20 ఎకరాల్లో గాంధీనగర్‌తండా ఉందన్నారు.ఆ తండాలో 50 నుంచి 60 కుటుంబాలకు చెందిన గిరిజనులు జీవిస్తున్నారన్నారు. మరొక 11 ఎకరాలు పిఎసిఎస్ కు కేటాయించారన్నారు.మిగిలిన భూమిలో సుమారుగా 130 మంది వివిధ సామాజికవర్గాలకు చెందిన పేదలు సాగుచేసుకుంటూ తమ కుటుంబాలను పోషించు కుంటున్నా రన్నారు.రైతులు సాగు చేసుకుంటున్న భూమిని పోలీస్ బెటాలియన్ కు కేటాయించడం సరికాదన్నారు. ఇందులో 15 ఎకరాలు మాత్రమే రెగ్యులర్‌గా సాగు చేస్తారని,మరో 30 ఎకరాలు అప్పుడప్పుడు సాగు చేస్తారని మిగతాదంతా సాగుకు యోగ్యం కానీ భూమిని స్థానిక రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినట్లు తెలిపారు.అధికారుల తప్పుడు నివేదికల వల్ల ప్రభుత్వం ఈ భూముల్లో పోలీస్ శిక్షణా శిబిరం ఏర్పాటయ్యే ప్రమాదం ఉందన్నారు.వ్యవసాయానికి అనువైన ఈ భూముల్లో పోలీస్ శిక్షణ క్యాంపు ఏర్పాటు చేయొద్దన్నదే మా పార్టీ నిర్ణయమన్నారు.పార్టీ నిర్ణయాన్ని శాసనసభలో మా



ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతామన్నారు.

పోరాటాల ద్వారానే అడ్డుకోవాలి

సీపీఐ నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం- గోద శ్రీరాములు

పోలీస్ బెటాలియన్ క్యాంపును ప్రజా ఉద్యమాల ద్వారానే ఎదుర్కోవాలని సీపీఐ నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం- గోద శ్రీరాములు అన్నారు.సర్వే నెంబర్ కొంతమందికి ఆన్లైన్ పాస్ బుక్‌లు లేకపోయినప్పటికీ సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటు న్నారన్నారు.సాగుకు యోగ్యమైన ఈ భూముల్లో పోలీస్ క్యాంప్ ఏర్పాటు చేస్తే ఊరుకోబమన్నారు.బాధితరైతులు ఐక్యంగా ఉద్యమాల ద్వారానే అడ్డుకోవాలన్నారు.ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు,పార్టీకి ఉద్యమాలు కొత్తేమి కావన్నారు.ప్రజా ఉద్యమాల ద్వారా రాచకొండలో ఏర్పాటు చేయదలచిన ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌ను వెనక్కు పంపిన చరిత్ర ఈ ప్రాంతప్రజలకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కే. శ్రీనివాస్,జిల్లా నాయకులు బచ్చనగోని గాలయ్య,పల్లె శేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ, సీనియర్ నాయకులు దేశిడి నరేందర్‌రెడ్డి, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

శిశుగృహ సేవలు భేష్

- నిరాధార మహిళలకు సఖి, స్వధార్ కేంద్రాలు అండగా నిలబడాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శిశు గృహ, సఖి, స్వధార్ గృహాల పై ఎలాంటి ఆధారం లేని వారికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగిం చాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరె డ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న బాలసదన్, శిశు గృహ, సఖి, స్వధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కలెక్టర్ బాలసదనం సందర్శించి అక్కడ ఉన్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చండూరు మండలం కురంపల్లికి చెందిన నాలుగో తరగతి చదివే పూజిత ను తల్లిదండ్రులు బలవంతంగా చదువు మాన్పించగా చదువు కోసం శిశు గృహకు వచ్చినట్లు తెలిపారు. తక్షణమే కలెక్టర్ స్పందించి మంచి పాఠశాలలో చేర్పిస్తామని, మంచి చదువు చెప్పిస్తామని, భోజనం, బట్టలు ఇప్పి స్తామని భరోసా ఇచ్చారు. అనంతరం పక్కనే ఉన్న శిశు గృహ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎంత మంది చిన్నారులు శిశు గృహాలు ఉన్నారని, ప్రతిరోజు డాక్టర్ పరీక్షి స్తున్నారా వారికి పాలు, ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నా రు. జూలై నెలలో ఎంతమంది పిల్లలు వచ్చారని, ఎంతమందిని ఇప్పటివరకు దత్తత ఇచ్చారని పూర్తి వివరాలను ఆయన అడిగారు.తల్లిదండ్రులు వదిలేసిన పిల్లలు, పెళ్లికాకముందే పుట్టిన చిన్నారులను బయట వదిలివేయకుండా శిశు గృహకు తీసుకువచ్చి అప్పగించే విధంగా శిశుగృహపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. బాలసదన్, శిశు గృహ నిర్వ హణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



సఖి కేంద్రం తనిఖీ

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రకాశం బజార్ లో ఉన్న సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జూలై నెలలో నమోదైన కేసుల వివరాలను అడగగా, 28 కేసులు ఇప్పటివరకు నమోద య్యాయని నిర్వాహకులు తెలిపారు. భార్యా భర్తల తగాదాలు ,ఫోక్సో కేసుల వంటివి ఇక్కడకి వస్తున్నాయని తెలుసుకొని సఖి కేంద్రం పనితీరుపై ఆయన స్వయంగా 181 కాల్ సెంటర్ కు సాధారణ వ్యక్తిలా ఫోన్ చేసి మాట్లాడారు. తనకు సమస్య ఉందని తన సమస్యను నమోదు చేయించేందుకు నల్గొండ జిల్లా సఖి కేంద్రం నెంబర్ కు కాల్ కలపాలని సఖి కేంద్రం హెల్ప్ లైన్ నెంబర్ నిర్వాహకులతో కోరగా, వారు జిల్లా కలెక్టర్ కు నల్గొండ జిల్లా సఖి కేంద్రం ఫోన్ నెంబర్ 8682234088 కు ఫోన్ చేసి కనెక్ట్ చేశారు. ఈ విష యంపై ఆయన స్వయంగా మాట్లాడి నిర్ధారించుకున్న అనంతరం సఖి కేంద్రం నల్గొండ నిర్వాహకులతో మాట్లాడుతూ సఖి కేంద్రంలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు. అంతేకాక కేసు నమోదు చేసిన కొందరితో ఫోన్లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ు. ఇద్దరు హోంగార్డులు కావాలని సఖి కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా తక్షణమే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

స్వాదార్ గృహ కేంద్రం తనిఖీ

అనంతరం జిల్లా కలెక్టర్ స్వధార్ గృహ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడున్న మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారని ఏం చేస్తున్నారని అడిగారు.ఆయా వృత్తులలో శిక్షణ ఇచ్చిన తర్వాత ఏదైనా పని చూపిస్తే చేసుకోవాని సూచించారు.ఈ కేంద్రం లో డిగ్రీ, ఇంటర్, ఏఎన్ఎం తదితర కోర్సులు చేస్తు మధ్యలో వదిలేసిన వారు ఉండగా, వారి చదువులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకో వాలని,వారు చదువుకునేం దుకు ఫీజులు చెల్లించాలని, ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసిన 3 మహిళలకు ఏఎన్ఎంలుగా ఎక్కడైనా అవకాశం కల్పిస్తామని, అదేవిధంగా పని చేసుకునే వారికి పని కల్పిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలి పారు. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని, అప్పుడే సమాజంలో గుర్తింపు, గౌరవం వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కొందరు టైలరింగ్ బ్యూటిషన్ చేస్తున్నామని తెలుపగా పాఠశాల విద్యార్థుల యూనిఫార్మ్ ను కుట్టే బాధ్యతను అప్పగిస్తామని,అలాంటి పనులు చేసుకోవాలని ఆయన సూచిం చారు.జిల్లా కలెక్టర్ వెంట ఆయా కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

తల్లిదండ్రుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బడికి వచ్చే విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల పెంపకం చేతుల్లోనే ఆధారపడి ఉంటుందని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల,ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని పైన తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో పిల్లలను క్రమశిక్షణతో పెంచుతూ బడికి పంపాలని పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు ఇంటి వద్ద చదువుతున్నారా లేదా ప్రతిరోజు గమనించాలన్నారు. తమ పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకుండా టీవీలు, మోటార్ సైకిల్ కి దూరంగా ఉంచాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుపై శ్రద్ధ ఉంచి చదివినప్పుడే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటారని. పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యతతో కూనటువంటి విద్యను బోధిస్తున్నామని రాబోయే పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అధిక మార్కులు సాధించే దిశగా ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు పిల్లలపై చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, నిర్మల, డి. బాలాజీ, జాను నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-బీబీనగర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులకు జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండాగే సూచించారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కార్యాలయ విధులకు గైర్ హాజరైన సీనియర్ అసిస్టెంట్ పట్ల చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు. వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని డ్రగ్ స్టోర్ ను మందులు వివరాల రిజిస్టర్ తనిఖీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అందుకు అవసరమైన అన్ని మందులతో సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. రోగుల పట్ల ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఆశ ,ఎ ఎస్ ఎం సిబ్బంది తరచూ సందర్శించి వారి కి వైద్యం అందించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే మాత శిశు ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. గర్భిణీ స్త్రీల హెల్త్ ,డాటా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలను



ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు. పనులు 70. శాతం పూర్తి అయినందున మిగతా పనులు వెంటనే పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వైద్యాధికారి డాక్టర్. పాపారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీల్లో మూడో తరగతి వరకు సమంజసం కాదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అంగన్‌వాడీలను ప్లేస్కూల్స్‌గా మార్చి మూడవతరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కాదని, విరమించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు పెరుమాళ్ల వెంకటేశం లు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని యూటీఎఫ్ అభిప్రాయపడుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించతగినదని, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచరు, సబ్జెక్టుకొక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పాఠశాలల బలోశేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో బాలాజీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలోపాఠశాల కమిటీ చైర్మెన్ ధీరావత్ బుజ్జిలింగానాయక్‌తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు మంచి మార్గం చూపించాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం పాఠశాలలో నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు తప్పకుండా హాజరు కావాలన్నారు. బంగారు మైసమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఒక విద్యా వాలంటీర్‌ను నియమించి చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తీర్మాణించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోతుబ్నార్ధన్, మాజీ ఎంపీటీసీ ధీరావత్ శారదాపాచ్యునాయక్, వాగ్యానాయక్, శ్రీనునాయక్, ఇన్‌చార్జి హెచ్ఎం గొబ్బూరి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రైతుబాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రైతులకు, శ్రామికులకు, కూలీలకు బాంధవుడు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని, ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు. రుణమాఫీ చేయడంలో ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

వంశీ ఆత్మహత్య కారకులను శిక్షించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

అడ్డగూడూరు మండలం కోటపర్తి గ్రామానికి చెందిన మందుల వంశీ (ఎలియాస్ ఎల్లేష్) ఆత్మహత్యకు కారకులైన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డీసీపీ రాజేష్‌చంద్రకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 25 రోజులుగా కేసు నమోదైన ఏ-1 అదుపులోకి తీసుకోలేదని, వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ బాధిత కుటుంబం, నాయకులు అందీప్ సైదులు,మందుల భిక్షం,మందుల బయ్యన్న, వడ్డె యాదగిరి, బెల్లా గిరిబాబు, శివ, రాజు పాల్గొన్నారు.

22న తిరుమలగిరిలో జాబ్ మేళా

- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ భరత్ కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 22న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట మేనేజర్ భరత్‌కుమార్ తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎగ్జిక్యూటివ్ కు నెలకు 18 వేల రూపాయలు, మేనేజర్ పోస్ట్‌కు నెలకు 25 వేల రూపాయలు జీతం చెల్లిస్తారన్నారు. 22 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి అర్హత గల అభ్యర్థులు సోమవారం(22/07/2024) తిరుమలగిరి మండల కేంద్రంలోని సరస్వతి డిగ్రీ కాలేజీలో ఉదయం 11 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు బయోడేటా,ఆధార్ కార్డ్,విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, పాస్ ఫోటోతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9110549902 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్లొద్దు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368..జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి అలాగే అనువది లేకుండా కార్య స్థానం విడిచి వెళితే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో వర్షపాతం అధికంగా ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రతి అధికారి తమ విధులు నిర్వహించే కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో పురాతన ఇళ్లను గుర్తించి ఇల్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాల కారణంగా కాలువలపై రోడ్లపై ప్రవాహాలు ప్రవహిస్తున్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రవాహాలు జరిగే చోట సిబ్బందిని పెట్టాలన్నారు.అలాగే ప్రజలు గుర్తించేలా ఎర్రజెండాలు, డేంజర్ బోర్డు, ఫ్లెక్సీలను వాగులు కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను పెట్టాలని సూచించారు. చేపల వేటకు వెళ్ళరాదని, అత్యవసర పరిస్థితులలో అందుబాటులో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్యశాఖ ఏడికి ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాత పాఠశాలలు, శిధిలమైన భవనాలు గుర్తించి తాళం వేయాలని డీఈవో అశోక్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లు వర్షాల వల్ల పడిపోయినట్ల అయితే వెంటనే తొలగించే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యశాఖ అధికారులు గ్రామాలలో వేలాడుతున్న కరెంటు వైర్లను సరి చేయాలని అలాగే విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పరిశుద్యం పనులను నిరంతరం పరివేక్షిస్తూ పట్టణాలను గ్రామాలను పరిశు భ్రంగా ఉంచాలని అధికారులు ఎప్పుడు గ్రామంలో అందుబాటులో ఉండలాని కమిషనర్లకు పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. ఏ యస్ యమ్ స్థాయి నుండి మెడికల్ ఆఫీసర్ వరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368 కు కాల్ చేయాలని కలక్టర్ తేలిపారు. వర్షాల కారణంగా జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని తెలిపారు.

వేతన.. వెతలు



- మూడు నెలలుగా జీతాలు లేవు
- నలుగుతున్న శానిటేషన్ సిబ్బంది
- మూడు రోజులుగా కొనసాగుతున్న సమ్మె
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

అసలే అరకొర జీతాలు.. అవి కూడా సమయానికి అందకపోతే వారి అవస్థలు వర్ణనాతీతం. నెల వచ్చేసరికి ఎవరికైనా ముందుగా గుర్తొచ్చేది ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజు, వీటితోపాటు నెలవారి ఖర్చులు పలకరిస్తూ ఉంటాయి. ఇక ఈఎంఐ విషయానికి వస్తే ఈఎంఐలు చెల్లించాలని రెండు రోజుల ముందుగానే మెసేజ్‌లు వస్తుంటాయి. లేదంటే ఫైన్ కట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తుంటాయి. ప్రస్తుతం ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని మెడికల్ కళాశాలలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది. ప్రతినెల జీతం వస్తుందనే ప్రణాళికతో ముందుకు పోతూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

పాతవి రెండు.. కొత్తవి మూడు

జిల్లా మెడికల్ కళాశాలలో వివిధ పనుల నిమిత్తం సుమారు 35 మంది శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే వీరికి గత మూడు నెలలుగా వేతనాలు అందడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిబ్బంది చేసేదేమీ లేక సమ్మె బాట పట్టారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట గురువారం చేపట్టిన సమ్మె శనివారానికి మూడవ రోజుకు చేరుకుంది. వేతనాలు అందక కుటుంబాలకు గడవడం కష్టంగా మారిందని వారంతా తీవ్ర అవేన వ్యక్తం చేస్తున్నారు. గతంలోని ఏజెన్సీ నిర్వాహకులు రెండు నెలల వేతనాన్ని నేటికీ చెల్లించలేదు. ఇటీవలే నూతన ఏజెన్సీ బాధ్యతలను తీసుకున్న ఏజెన్సీ నివాహకులు కూడా గత మూడు మాసాలుగా వేతనాలను చెల్లించలేదు. మెడికల్ కళాశాల అధికారులు విషయంపై స్పందించి వెంటనే వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వేతనాలను పూర్తిస్థాయిలో చెల్లించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు.

తక్షణమే వేతనాలు చెల్లించాలి..

ఏ. రాజు (సెక్యూరిటీ గార్డ్ మెడికల్ కళాశాల నల్లగొండ)



పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలి. రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాలలో సిబ్బందికి చెల్లిస్తున్న 15,600 రూపాయలను చెల్లించాలి. ఈఎస్ఐ, పిఎఫ్ గతంలో 500 నుండి 600 చెల్లించేది. కొంతకాలంగా అది కూడా చెల్లించడం లేదు. మాకు ఏమి తెలియనియడం లేదు. ఏజెన్సీ నిర్వాహకులు, ఆస్పత్రి యాజమాన్యం వారు చూస్తూ పోతున్నారే తప్ప ఏది పట్టించుకోవడం లేదు. మాకు ఎ విషయాన్ని చెప్పడం లేదు.

రెన్యువల్ కాకపోవడం వల్ల ఆలస్యం..

విషయంపై సంబంధిత శాఖ అధికారిని వివరణ కోరగా సిబ్బంది కాలపరిమితి గడువు మార్చి నెల కె ముగిసిందని, రెన్యువల్ కావడం ఆలస్యం కావడంతో ఏజెన్సీ నిర్వాహకులు వేతనాలు చెల్లించలేదని తెలిపారు. ఈఎస్ఐ, పిఎఫ్ కూడా చెల్లించారు. అలా చెల్లించకుండా వేతనాలు వేసే అవకాశం ఉండదు. అది అవాస్తవం.

అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ..

రుణమాఫీ ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రుణమాఫీ కి సంబంధించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే అన్ని మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన వివిధ అంశాల పై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రుణమాఫీ కింద జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ అయిన రైతులు సుమారు 83000 మంది ఉండగా, ఇప్పటివరకు 80 వేలమందికి వారి ఖాతాలలో రుణమాఫీ మొత్తం జమైందని, తక్కిన వారివి వివిధ కారణాల వల్ల జమ కాలేదని, వాటన్నింటిని నిశితంగా పరిశీలించి సోమవారం సాయంత్రం వరకు సమర్పించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదుల విభాగాలను అన్ని బ్యాంకులలో సైతం ఏర్పాటు చేయాలని, బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రుణాలను మాఫీ జమ చేయడం లేదా కారణాలను తెలియజేస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

మహిళా శక్తి లో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన ఎంటర్‌ప్రైజెస్, పాడి గేదెలు, క్యాంటీన్లు, బ్యాక్ యాడ్ పౌల్ట్రీ , వంటి అంశాలలో లక్ష్యాన్ని సాధించేలా ఏపీఎం లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం ఎంపీడీవోలు సంబంధిత ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు సబ్ సెంటర్ల ఎమ్ఎల్ హెచ్పి లతో సమావేశం నిర్వహించాలన్నారు. గురువారం గ్రామాలలో గ్రామ బృందాలు, మున్సిపల్ బృందాలు ఆరోగ్య సేవలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఉపాధి హామీ కింద చేపట్టనున్న ఉద్యాన మొక్కల పెంపకం తదితరాంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లుకు సన్మానం

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



మండల వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పదవి కాలం ముగియడంతో శనివారం తన స్వగ్రామమైన గుమ్మడవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనున్న సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల తన పదవి కాలంలో వైస్ ఎంపీపీగా గుమ్మడవెల్లి గ్రామ ప్రజలకు ఎన్నో సేవలందించి గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని వారి సేవలు మర్చిపోలేనివని అన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఎదిగి ప్రజలకు మరింత సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, బకతట్ల వెంకటయ్య, పంగ బలరాం, బొడ్డుపల్లి స్వామి, బొడ్డుపల్లి రామకృష్ణ, అంజయ్య, కొండమీది శంకర్, సైదులు, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడిని టీచర్ అరుంధతి, గ్రామపంచాయతీ సిబ్బంది బొడ్డుపల్లి కలమ్మ, ఆనందు, ముత్యాలు పాల్గొన్నారు.




ఇంటింటా మొక్కలు పెంచుదాం...

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్


ఇంటింటా మొక్కలు పెంచుదాం... ఊరంతా పచ్చదనం నింపుదామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 75వ వన మహోత్సవం కార్యక్రమాన్ని శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారిగడ్డలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి నీరు పోశారు. విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్‌నాయక్, కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, కౌన్సిలర్లు ఎమ్‌డి.బాబాషరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, తాడూరి పరమేశ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సరోజిని, ఎస్ఎంసీ చైర్మన్ చింతల సాయిలు, విద్యార్థినులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేసిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 30న నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండల కేంద్రంలో జరిగే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా 3 వ మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని ఆయన నివాసంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులను చైతన్య పరచడంలో ఎన్ .పి.ఆర్.డి సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రజా ప్రభుత్వంలో వికలాంగులకు ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు %+.ఉ% ను విడుదల చేయడం జరిగిందని, వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 30 న రామన్నపేట పట్టణంలోని జేపీ ఫంక్షన్ హాల్ జరిగే జిల్లా మూడవ మహాసభలకు జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు బల్గూరి అంజయ్య, రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాలనరసింహ, ఎం నరేష్ పాల్గొన్నారు.



డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫ్యాన్లు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుండడంతో డీవైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పురుషోత్తం రెడ్డికి శుక్రవారం అందజేశారు.పాఠశాల విద్యార్థులను ఇబ్బందులను సమస్యలను గుర్తించి డీవైఎఫ్ఐ సీలింగ్ ఫ్యాన్లు అంద జేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు ఏలే శ్రీకాంత్, సిల్వేరు రమేశ్, నాయకులు మార్త భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ ఉపసర్పంచ్ బల్గూరి అంజయ్య మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అంబటి మల్లారెడ్డి, రుద్ర శంకర్, మోటెస్వామి, ఉపాధ్యాయులు కృపాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

న్యాయస్థానంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

- జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ న్యాయస్థానంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి అన్నారు.జిల్లా న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా శనివారం హుజూర్‌నగర్ న్యాయస్థానాన్ని సందర్శించారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ జడ్జి కోర్టులో 8,000 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు ఇన్ని కేసులను ఒక్క న్యాయమూర్తి పరిష్కరించడం ఇబ్బందిగా ఉంటుందన్నారు.కక్షిదారులకు కాలయాపనతో పాటు సత్వర న్యాయం సాధ్యం కాదన్నారు. అందువల్ల హుజూర్‌నగర్‌లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయడం జరిగిందన్నారు.అయినప్పటికీ పెండింగ్ కేసులు ఎక్కువగా ఉండటంతో మరొక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరుకు ప్రతిపాదనలు పంపుతామన్నారు.ఇప్పటికే మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆగస్టు నెలలో హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పూర్తి కాలం న్యాయమూర్తిని నియమించేందుకు హైకోర్టుకు నివేదిక పంపుతామన్నారు సిబ్బంది కొరత సమస్యను త్వరలో పరిష్కరిస్తానన్నారు అనంతరం నూతన న్యాయస్థాన భవన సముదాయం నిర్మాణం కొరకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి వాటి నిర్మాణం కొరకు అంచనా వ్యయం నివేదికను అందజేయాలని అధికారులను కోరారు ఆ నివేదికను హైకోర్టుకు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్యాం కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రామిరెడ్డి జక్కుల వీరయ్య న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు నట్టే సత్యనారాయణ అంబటి శ్రీనివాసరెడ్డి జక్కుల నాగేశ్వరరావు విజికె మూర్తి ఎమ్మెస్ రాఘవరావు కొట్టు సురేష్ కమతం నాగార్జున కృష్ణయ్య మీసాల అంజయ్య నగేష్ రాథోడ్ రేణుక దేవి కోలా రమాదేవి శంకర్ ప్రదీప్తి మంత్రిప్రగడ దీపిక జుట్టుకొండ సంధ్య పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదలచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్‌చేశారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులతో సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ నెల 23న నిర్వహించే కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు.రూ. 8200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తామని చెప్పి ఏడు నెలలు గడుస్తున్నా స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఊసే ఎత్తడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, అరుణ్, వంశీ, ప్రణయ్, మమత, అనూష, కీర్తన, శిరీష, సౌమ్య, అంబిక పాల్గొన్నారు.

రామకృష్ణ కుటుంబానికి దాతల చేయూత

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మిర్యాల రామకృష్ణ(38) ఫొటోగ్రఫీ చేస్తూ జీవనం సాగించేవారు. వారం రోజుల కింద హఠాత్తుగా రామకృష్ణ మృతి చెందడంతో ఆయన కుటుంబం శోఖసముద్రంలో మునిగిపోవడంతో పాటు రోడ్డున పడింది. రామకృష్ణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. చలించి పోయిన బంధువులు, మిత్రులు, గ్రామస్తులు ఆయన కుటుంబానికి భరోసాగా నిలవాలని సంకల్పించి సోషల్ మీడియా ద్వారా రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునివ్వడంతో రెండు రోజుల్లోనే 400 మంది దాతలు స్పందించి రూ.3.50 లక్షల సాయాన్ని శనివారం రామకృష్ణ కుటుంబానికి అందజేశారు. రామన్నపేట మండల పద్మశాలీ సంఘం అధ్యక్షులు, ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్ రూ.5వేల నగదును అందజేశారు. ఇంకా దాతలు ముందుకొచ్చి సాయిని శేఖర్ 9849643984 ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలీ సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, చేనేత నాయకులు గోశిక చక్రపాణి, మాజీ ఉప సర్పంచ్ పున్న వెంకటేశం, సాయని శేఖర్, ఇడెం శ్రీనివాస్, బండ శ్రీనివాస్‌రెడ్డి, ఏళ్ల మధుసూదన్‌రెడ్డి, రాపోలు రమేష్, రాపోలు స్వామి, కంకల మల్లేశం, పున్న భద్రాచలం, అప్పం గోయల్, గంజి జగదీష్, పున్న కనకరత్నం, ఏలే కృష్ణ, గంజి వీరయ్య, పున్నవేణు, రాపోలు చెన్నయ్య, రాపోలు రాజశేఖర్, రాపోలు అమరేందర్, గజం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కేతపల్లి



మూసీ ప్రాజెక్టును ఆధునీకరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 22న మూసీ నుంచి కేతేపల్లి వరకు నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు కోరారు. శనివారం మండలం బొప్పారం గ్రామంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో పాదయాత్ర కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టును ఆధునీకరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్ర లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలలోని కార్యకర్తలు, నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ

ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ తెలంగాణ అధ్యక్షునిగా బిషప్ దుర్గం ప్రభాకర్ నియామకం

- ఫౌండర్,చైర్మెన్ ఆలీస్ మద్దినేని ఆస్ట్రేలియా



నవతెలంగాణ-సూర్యాపేట

ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ తెలంగాణ అధ్యక్షులుగా బిషప్ దుర్గం ప్రభాకర్‌ను నియమిస్తున్నట్లు ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ మెల్ బోర్న్-ఆస్ట్రేలియా సంస్థ ఫౌండర్ ,చైర్మన్ సిస్టర్ ఆలీస్ మద్దినేని ప్రకటించారు. శనివారం స్థానిక 4వ వార్డులోని ఖాసీంపేటలో బేతెస్థ మినిస్ట్రీస్ 17వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పచెప్పిన అంతర్జాతీయ చైర్మెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం నకు ప్రసంగికులుగా పాస్టర్ సి. హెచ్. డేవిడ్ న్యూ కవనేంట్ చర్చ్ బాపట్ల, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల కో-ఆర్డినేటర్, బ్రదర్ ఇమ్మానియెల్, బిషప్ జాన్ కాంతారావు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు రెవ డా జలగం జేమ్స్, రెవ. డా. పంది మార్క్,పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ. నంగునూరి జాన్సన్, పరంజ్యోతి, తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు బ్రదర్ మందుల బాబు రావు, పాల్వాయి అజయ్, వల్లెపు సురేష్, కొమ్ము హొసన్నా తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే బీఓబీ లక్ష్యం

- ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా బ్యాంక్‌ఆఫ్ బరోడ పని చేస్తుందని సూర్యాపేట బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. బ్యాంక్‌ఆఫ్ బరోడ 117వ వార్శికోత్సవ వేడుకల సందర్భంగా శనివారం స్టానిక బ్యాంకు ఆవ రణలో కేక్ కట్ చేసి'విని యోగదారులకు బ్యాంకు అందీస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1908 జూలై 20 న ఆవిర్భావించిన బ్యాంకు 9,600ల బ్రాంచిలతో 24 లక్షల కోట్ల వ్యాపారంతో అతి పెద్ద బ్యాంకుల్లో దేశంలో రెండో స్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు డిజిటల్ సేవలతో పాటు లోన్‌లు, నిధుల పంపకం, రైతులకు గోల్డ్ లోన్‌లు అందించడంలో రాజీ లేకుండా పని చేస్తుందన్నారు. బీఓబీ వరల్డ్ యాప్‌తో ఇంటి వద్దనే అన్ని రకాల సౌకర్యాలను అందిస్తుందన్నారు. డిపాజిట్ రేట్ సీనియర్‌లకు 7.90, మిగతావారికి 7.40 ఇస్తుందన్నారు. బ్యాంకులో పీఎం జన్ దన్ యోజన కింద సేవింగ్స్ అకౌంట్స్, జీరో ఎకౌంట్స్, కూడా అందిస్తున్నామన్నారు. బ్యాంకులో పీఎం సురక్ష, పీఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన పథకాలు అందుబాటులో ఉన్నాయని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గండూరి శంకర్, సింగిరి కొండ రవీందర్, సాత్విక్, బ్యాంక్ ఉద్యోగులు జాన్, మహేష్, రాకేష్, పవన్, హరీష్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులను ఎంఇఓలుగా నియమించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న మండల నోడల్ అధికారులను మండల విద్యాధికారులుగా నియమించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.శనివారం విలేఖర్లతో మాట్లాడుతూ ఒక్కొక్క మండల విద్యాధికారులకు నాలుగు నుండి ఆరు మండలాలకు ఇంఛార్జి భాద్యతలు అప్పగించడంతో పాఠశాలల పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతోందన్నారు. రానున్న కొద్ది నెలల్లో మండల విద్యాధికారి పోస్టులను రెగ్యులర్ గా నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అప్పటి వరకు నోడల్ అధికారులుగా కొనసాగున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులనే మండల విద్యాధికారులుగా నియమించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాలలో నోడల్ అధికార్లను మండల విద్యాధికారులుగా నియమించారని మిగిలిన అన్ని జిల్లాల్లోనూ అలాగే నియమించాలని కోరారు.తక్షణం ఇతర జిల్లాల్లోనూ మండల విద్యాధికారి పోస్టులను నియమించాలని సూచించారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపినాయక్, మక్లనాయక్,శ్రీనునాయక్, సైదానాయక్, జామ్లానాయక్,మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

నేడు గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని సాయి మందిరంలో ఈనెల 21న గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాట మధు, కోశాధికారి ఉప్పల వెంకటరమణ తెలిపారు. వేడుకల్లో భాగంగా ఆలయంలో కాగడ హారతి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, భజనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలి



నవతెలంగాణ-డిండి

సీపీఐని బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శనివారం డిండి మండలం గోనకొల్లు గ్రామంలో నిర్వహించిన గోనకొల్లు శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతిని కోరుతూ.. వారి సమస్యలపై నిరంతరం కమ్యూనిస్టుపార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీలో చాలా మందికి రుణమాఫీ రాలేదని, కొంతమంది పేర్లు మాత్రమే రుణమాఫీ లిస్టులో ఉన్నాయన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వం రుణమాఫీ అందచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం.డి.మైనొద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయకార్యదర్శి బొల్లే శైలేష్, గోనకొల్లు శాఖా సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వహయాంలో మహిళలకు రక్షణ కరువు



నవతెలంగాణ-కోదాడరూరల్

మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహి ళలకు రక్షణ కరువైందని పీఓ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి. ఝాన్సీ అన్నారు. పీఓడబ్ల్యూ జిల్లా 7వ మహాసభలు పట్ట ణంలోని లాల్‌బంగ్లాలో రామ లింగమ్మ పీలక్ష్మి, వాణిశ్రీల అధ్యక్షతన నిర్వహించారు. ఈస ందర్భంగా ఆమె మా ట్లాడారు. స్త్రీ,పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాలలో సమభాగామ్యం కోసంగత అర్ధ శతాబ్దంలో పీఓడబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ముందుగా మహిళాహక్కుల కోసం పోరాడి అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహాసభకు ముందు పీఓడబ్ల్యూ జెండాను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, మేకల రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత, బయ్య జయమ్మ, పోలేబోయిన ఐలమ్మ, పి.లక్ష్మి, శాంతమ్మ, గంట కావ్య, సైదమ్మ ఖాత లింగమ్మ, సామఉపేంద్ర, జయసుధ, సంపూర్ణ, వి.సంతోష, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పై ఆంక్షలు వద్దు



నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రెండు లక్షల రైతు రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య డిమాండ్ చేశారు.శనివారం ఆ పార్టీ కొండాపురం, పుల్లెంల గ్రామ శాఖల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీకి 2018 డిసెంబర్ నెల కటాఫ్ డేట్ పెట్టడం వల్ల 2018 డిసెంబర్ కంటే ముందు రైతు రుణం తీసుకున్న రైతాంగం నష్టపోతారని రైతు రుణమాఫీని తెలంగాణ రైతాంగానికి అందరికీ వర్తింపు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ సహాయ బొడ్డు వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దొటి వెంకన్న, ఉషయ్య, శాఖ కార్యదర్శులు చివర్ల లింగస్వామి ,ఇరిగి సంజీవ నాయకులు ఎండీ కరీం, మందడి వెంకట్ రెడ్డి,బోయపల్లి అంజయ్య, గడ్డం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన బిచ్చాలసుగుణమ్మ పేర అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.30 చెక్కును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో హన్మాపురం గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి వెంకటేష్‌యాదవ్,టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, బొబ్బిలి నర్సిరెడ్డి, హన్మగంటి బాలరాజ్ పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రోడ్డు భవనాలు సినిమా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 8:30 గంటలకు నార్కెట్‌పల్లి మండలం గోపలాయిపల్లి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన సుదర్శన యాగ సహిత రుద్రయాగంలో పాల్గొంటారు. అనంతరం 10 : 30 గంటలకు నల్లగొండ చేరుకుంటారు. గురు పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. 11:30 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లాకు బయలుదేరుతారు. మధ్యాహ్నం 12:45 గంటలకు యాదాద్రి భువనగిరి మండలం మల్లాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ వెళతారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ పరిజ్ఞానం సంపాదించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



విద్యార్థులం పాఠశాల స్థాయి నుండి శాస్త్ర సాంకేతికరంగాలతో పాటు సాం స్కృతిక రంగంలోనూ టెక్నాలజీలను ఆటల పోటీలలో, పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలలో పాల్గొని అన్ని రంగాలలో నైపుణ్యం సంపాదించుకోవాలని ఎండీఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి అన్నారు.శనివారం పాఠశాలలో జరిగిన స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్ ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇటువంటి ఎన్నికల వల్ల విద్యార్థులకు పలు విషయాలు అర్థమవుతాయన్నారు ఈ సందర్భంగా జరిగిన ఎలక్షన్లలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, క్యాబినెట్ హెడ్‌బాయ్, క్యాబినెట్ హెడ్‌గర్ల్,సెక్రెటరీ స్పోర్ట్స్, సెక్రెటరీ మరో 10 మందిని వివిధ పదవులలో నిర్వహించి వాళ్ల నిర్వహించాల్సిన కర్తవ్యాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఏఓ నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు చినబాబు, భగత్, భద్రాద్రి బాబు, రాహుల్, మోయిన్, సైదులు, షబానా, నరేష్,గోవింద్ పాల్గొన్నారు.

కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు నిర్మాణం లో భాగంగా ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టును పనులను శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరగా కల్వర్టు, నిర్మాణం పనులు పూర్తి చేయాలని,ఇట్టి నిర్మాణం పూర్తి చేయడం వలన వరద నీరు మోరీ ద్వారా చెరువులోకి వెళుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ శ్రీకాంత్, లక్ష్మీ నరసింహ రెడ్డి, అవిలిమల్లు, బయ్యాని రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.